


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

బుధవారం 18 డిసెంబర్ 2024 | 12 పేజీలు


# అంగన్‌వాడి ఖాళీల భర్తీ ఎప్పుడో..?






- అంగన్ వాడి కేంద్రాలకు ఇన్చార్జి టీచర్లే దిక్కు..!
- అర్హులైన ఆయాలకు ప్రమోషన్లలో జాప్యంమెందుకు...?
- సేవలు సక్రమంగా పొందలేకపోతున్న గర్భిణీలు బాలింతలు..

2లో

**సూర్య గంభీరావుపేట**

మండలంలోని అంగన్ వాడి కేంద్రాల్లో పోస్టులు ఖాళీగా దర్శనమిస్తున్నాయి.టీచర్లు ఆయా పోస్టులు భర్తీ చేయక పోవడంతో ఆయా కేంద్రాల పరిధిలోని బాలింతలు గర్భిణీలు, పిల్లలు ఇబ్బందులు పడుతున్నారు. టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్న కేంద్రాల నిర్వాహణ బాధ్యతను పక్క కేంద్రాల టీచర్లకు ఇన్చార్జి అప్పగించడంతో వారిపై అదనపు పనిభారం పడుతోంది. దీంతో అంగన్ వాడి కేంద్రాలు సమస్యలకు నిలయాలుగా దర్శనమిస్తున్నాయి.

### ప్రజలకు చేరువయ్యేలా వైద్య ఆరోగ్య శాఖ

## పని తీరు మెరుగుపర్చుకోవాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- అంగన్వాడి టీచర్ల సమన్వయంతో నిక్షయ శిబిర ప్రోగ్రాంను విజయవంతం చేయాలి
- ఆసుపత్రిలో సివిల్ పనులు సకాలంలో పూర్తి కావాలి
- వైద్య ఆరోగ్య శాఖ పై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ప్రజలకు చేరువయ్యేలా వైద్య ఆరోగ్య శాఖ పని తీరు మరింత మెరుగుపర్చుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో వైద్య ఆరోగ్య శాఖ పనితీరు పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో వైద్యారోగ్య శాఖ పనితీరు గత కొన్ని మాసాలుగా గణనీయంగా మెరుగైందని, ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా మన పనితీరును ఇంప్రూవ్ చేసుకోవాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో అందిస్తున్న కంటి శస్త్ర చికిత్సలు, డెంటల్ సేవలు, ఆర్థోపెడిక్ సేవలు, ఫిజియోథెరపీ సేవలు, సైకాలజీ సేవలు, డయాగ్నొస్టిక్ హబ్ మొదలగు అంశాలను ప్రజలు విస్తృతంగా వినియోగించేలా చూడాలని అన్నారు. క్షయ వ్యాధి నివారణ కోసం జిల్లాలో 100 రోజుల పాటు చేపట్టిన నిక్షయ (మిగతా 2లో)




## కేజీబీవీ విద్యార్థినుల సృజన అద్భుతం

- కలెక్టర్ పమేలా సత్పతి



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కేజీబీవీ విద్యార్థినుల సృజనాత్మకత అద్భుతమని.. వారు తయారు చేసిన వస్తువులు ఆకట్టుకుంటున్నాయని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. కలెక్టరేట్ లో ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ లో శిక్షణ పొందిన కేజీబీవీ విద్యార్థి నులు తయారు చేసిన వస్తువులతో క్రిస్మస్ కార్నివాల్ ఏర్పాటు చేయగా మంగళవారం కార్నివాల్ ను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు (మిగతా 2లో)

## మహిళల రక్షణకు 'పోలీసు అక్క'

- మహిళ రక్షణయే ధ్యేయంగా జిల్లా పోలీస్ శాఖ మరో ముందడుగు.
- ప్రతి పోలీస్ స్టేషన్‌లో అందుబాటులోకి "పోలీస్ అక్క" పేరుతో మహిళ కానిస్టేబుల్
- వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన జిల్లా ఎస్పీ

**సూర్య రాజన్న సిరిసిల్ల**

2లో



# అంగన్ వాడి ఖాళీల భర్తీ ఎప్పుడో.....?

**సూర్య గంభీరావుపేట**

**- టీచర్లు ఆయాలది కీలకపాత్ర..**

ఐసిడిఎస్ లో అంగన్ వాడి టీచర్లు ఆయాలది క్షేత్రస్థాయిలో చాలా కీలక పాత్ర. ఒకవైపు సొంత అంగన్ వాడి కేంద్రాన్ని నిర్వహించుకొని, గర్భిణీలు బాలింతలు చిన్నారులకు పౌష్టికాహారంతో పాటు పలు రకాల సేవలను అందించాలి. వైద్య ఆరోగ్య కార్యక్రమాలు ఎన్నికల విధుల్లో క్షేత్రస్థాయిలో బూతు లెవల్ అధికారులుగా సేవలందించాలి. ఇలా అన్ని రకాల విధుల్లో సతమతమవుతున్న వీరిపై ఈ ఖాళీల కారణంగా ఇంకా అదనపు పనిభారం పడుతుంది. ఖాళీలు భర్తీ అయితే వీరికి పని భారం తగ్గడంతో పాటు మెరుగైన సేవలు అందే అవకాశం ఉంటుంది.

**- వెక్కిరిస్తున్న ఖాళీలు..**

**- 7టీచర్లు,13 ఆయాలు ఖాళీ..**

గంభీరావుపేట మండల కేంద్రంలో 03 నర్మాల క్యాంపు 01 కొత్తపల్లి 01 ముస్తఫా నగర్ 01 సముద్ర లింగాపూర్ 01టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. గంభీరావుపేట 01 పొన్నాల పల్లె 01 కురుదులింగంపల్లి 01 సముద్ర లింగాపూర్ తండా 01 సముద్రా లింగాపూర్ 01 ముచ్చర్ల 01 లింగన్నపేట 04 కొత్తపల్లి 01కోళ్లమద్ది 01మల్లారెడ్డిపేట 02 ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఖాళీ భర్తీ ప్రక్రియ ఎప్పుడు ప్రారంభమవుతుందోనని ఎదురుచూస్తున్నారు.

**-అర్హులైన ఆయాలకు టీచర్ల భర్తీకి కలగని మోక్షం...**

మండలంలో అంగన్ వాడిలా పోస్టులు ఎప్పుడు భర్తీ చేస్తారా? అని అర్హులు ఎదురుచూస్తున్నారు. మూడేళ్లుగా ఖాళీగా ఉన్న అంగన్ వాడి టీచర్ ఆయా పోస్టులను భర్తీ చేయకపోవడంతో ఆయా కేంద్రాల పరిధిలోని బాలింతలు గర్భిణీలు పిల్లలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వివిధ కారణాల రీత్యా ఏర్పడిన ఖాళీలను భర్తీ చేయడంలో తీవ్ర జాప్యం జరుగుతోంది. దీంతో అనేక కేంద్రాల్లో బాలింతలు గర్భిణీలు పిల్లలకు పౌష్టికాహారం సక్రమంగా అందడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉన్నతాధికారులు స్పందించి మండలంలో ఖాళీగా ఉన్న టీచర్ ఆయా పోస్టులను భర్తీ చేయాలని చిన్నారుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# ప్రజలకు చేరువయ్యేలా వైద్య ఆరోగ్య శాఖ పని తీరు మెరుగుపర్చుకోవాలి

*(మొదటి పేజీ తరువాయి)*

శిబిర కార్యక్రమం అమలు వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు. అంగన్వాడి కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ వీలైనంత ఎక్కువ మంది క్షయ వ్యాధి లక్షణాలు గల వారిని గుర్తించి పరీక్షల నిర్వహించాలని, నిక్షయ శిబిర ప్రోగాం ను విజయవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. ఆస్పత్రిలో గర్భిణీ మహిళలకు అందుతున్న 102 వాహన సేవలు పక్కాగా ఉండాలని అన్నారు. ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్ తక్కువగా నవోదయ ప్రాంతాల్లో వైద్య సిబ్బంది క్షేత్రస్థాయి తనిఖీలు చేయాలని కలెక్టర్ సూచించారు. డెలివరీలకు సంబంధించి ఎం సి హెచ్ పోర్టల్ లో వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, నవంబర్ 30 వరకు జరిగిన డెలివరీ ల వివరాలను డిసెంబర్ 31 లోగా అప్లోడ్ చేయడం పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. మన ఆస్పత్రులకు వచ్చే రోగులతో మన సిబ్బంది ప్రవర్తన సరిగా ఉండే విధంగా చూసుకోవాలని, ఎప్పటికప్పుడు సిబ్బందికి అవసరమైన శిక్షణ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ఆస్పత్రుల ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని అన్నారు.జిల్లాలో ఆసుపత్రుల విస్తరణ అభివృద్ధి కోసం చేపట్టిన వివిధ రకాల పనుల పురోగతి అంశాలను కలెక్టర్ రివ్యూ చేస్తూ సివిల్ పనులు నిర్దేశించిన సమయంలో పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ ఏజెన్సీ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అన్న ప్రసన్న కుమారి, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సంక్షేమ అధికారి వేణు గోపాల్ రావు, ప్రోగ్రాం అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళల రక్షణకు 'పోలీసు అక్క'

**సూర్య రాజన్న సిరిసిల్ల**





మహిళలు,విద్యార్థినుల రక్షణే ధ్యేయంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మరో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. బాధిత మహిళలు నిర్భయంగా పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేసేందుకు వీలుగా 'పోలీసు అక్క' పేరుతో ప్రత్యేక మహిళా కానిస్టేబుల్ లను నియమిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని పద్మనాయక ఫంక్షన్ హాల్ లో పోలీసు అక్క కార్యక్రమాన్ని ఎస్పీ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో మహిళల రక్షణ ప్రథమ ప్రాధాన్యతగా జిల్లా షీ టీమ్ ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. అందులో భాగంగానే "పోలీస్ అక్క" పేరుతో జిల్లాలో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక మహిళ కానిస్టేబుల్ ఎంపిక చేయడం జరిగిందన్నారు.ఈ పోలీస్ అక్కగా ఎన్నిక కాబడిన వారు షీ టీమ్ కి సహాయకంగా ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలోని అన్ని పాఠశాలలు, కళాశాలలను సందర్శిస్తూ విద్యార్థులకు పోక్సో యాక్ట్, సెక్సువల్ హర్స్మెంట్, ఈవ్ టీసింగ్,గుడ్ టచ్ బ్యాడ్ టచ్, మహిళ చట్టాలపై అవగాహన కార్యక్రమాలు చేపడతారని వివరించారు. విద్యార్థులకు సమస్యలు ఎదురైనప్పుడు వారు సంప్రదించే విధంగా షీ టీమ్, డయల్ 100, పోలీస్ అక్క నంబర్లు ఆయా పాఠశాలల్లో, కళాశాలల్లో ఏర్పాటు చేయాలని కోరారు. విద్యార్థిని,విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలన్న ఎస్పీ,సోషల్ మీడియా వేదికగా విద్యార్థినుల పట్ల వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. మహిళలు, విద్యార్థినులు వేధింపులకు గురైతే నిర్భయంగా జిల్లా షీ టీమ్ నెంబర్ 8712656425 కు పిర్యాదు చేయాలని ఎస్పీ సూచించారు. జిల్లాలో ఏర్పాటు చేసిన షీ టీం సిబ్బంది విద్యార్థుల, మహిళ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తూ ఈ సంవత్సరం 52 మంది ఆకతాయిలను రెండ్ హ్యాండెడ్ గా పట్టుకోవడం జరిగిందని ఆయన వెల్లడించారు. మహిళలను,విద్యార్థులను వేధిస్తున్న వారిపై 60 పెట్టి కేసులు,44 మందిపై ఎఫ్ఐఆర్ లు నమోదు చేయడం జరిగిందన్నారు. పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసేందుకు విద్యార్థినిలు,మహిళల్లో ఉన్న భయాన్ని పోగొట్టి వారికి ధైర్యం చేకూర్చేందుకే పోలీసు అక్క కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఎస్పీ వివరించారు.

ఈ కార్యక్రమంలో డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ కృష్ణ, ట్రైని ఎస్.ఐ వినీత, షీ టీం ఏ. ఎస్.ఐ ప్రమీల, షీ టీమ్ సిబ్బంది, పోలీస్ అక్కగా ఎన్నిక కాబడిన మహిళ కానిస్టేబుల్ , విద్యార్థులు పాల్గొన్నారు.

# కేజీబీవీ విద్యార్థినుల సృజన అద్భుతం

*(మొదటి పేజీ తరువాయి)*

తయారు చేసిన క్రిస్మస్ ట్రీ, శాంతక్లాజ్ , డెకరేషన్ హౌస్ , టిష్యూ పేపర్లు తదితర వస్తువులను పరిశీ లించి హర్షం వ్యక్తం చేశారు. వీరికి శిక్షణ ఇచ్చిన సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని శాఖలకు కార్నివాల్ ఏర్పాటు సమాచారం ఇవ్వాలని సూచించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు కుల మతాలకు అతీతంగా అన్ని రకాల పండుగలకు సంబంధించిన వస్తువులు తయారు చేసి ప్రదర్శన ఏర్పాటు చేయాలని జెండర్ ఈక్వాలిటీ కోఆర్డినేటర్ కృపారాణి కి సూచించారు.ఇందుకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు.ఇప్పటికే కరీంనగర్, తిమ్మాపూర్, చొప్పదండి, చిగురుమామిడి, గంగాధర కేజీబీవీ విద్యార్థులు తయారు చేసిన వస్తువులను ప్రదర్శనలో ఉంచగా.. మంగళవారం శంకరపట్నం, మానకొండూర్ కేజీబీవీ విద్యార్థులు తయారు చేసిన వస్తువులను అందుబాటులో ఉంచారు. కలెక్టర్ ఆదేశాల మేరకు విద్యార్థినులకు ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ లో శిక్షణ ఇచ్చి ఈ కార్నివాల్ ఏర్పాటు చేసినట్లు కృపారాణి తెలిపారు. సమగ్ర శిక్ష క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి కార్నివాల్ సందర్శించి రూ.వెయ్యి విద్యార్థినులకు ప్రోత్సాహక బహుమతిగా అందించారు. పలువురు వివిధ రకాల వస్తువులను కొనుగోలు చేశారు. కార్యక్రమంలో ఆయా కేజీబీవీల ఒకేషనల్ ఇన్ స్ట్రక్టర్లు పాల్గొన్నారు.

## లగచర్ల రైతన్నల అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలి

**- మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

**సూర్య గంగాధర**



లగచర్లలో రైతన్నలపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని చొప్పదండి మాజీ శాసనసభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి రామారావు ఆదేశాల మేరకు లగచర్లలో రైతన్నల పై పెట్టిన అక్రమ కేసులను ఎత్తి వేయాలంటూ ఇచ్చిన పిలుపు మేరకు గంగాధర మండలంలోని బూర్గుపల్లిలోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి. వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లల్లో నిర్బంధించి రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ అమానవీయ అణచివేత విధానాలకు నిరసన తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి. వారిని వెంటనే విడుదల చేయాలని. రైతన్నల కుటుంబాలను వేధించడం హింసించడం ఆపవేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు సాగి మహిపాల్ రావు, దూలం శంకర్ గౌడ్ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు


## నేడు కరీంనగర్ జిల్లాకు ఎస్సి కమిషన్ చైర్మెన్ రాక

**సూర్య జగిత్యాల**

ఎస్సి వర్గీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏక సభ్య కమిషన్ చైర్మెన్ డా శమీమ్ అక్తర్ ఈ నెల 18 న కరీంనగర్ జిల్లాకు రానున్నట్లు జగిత్యాల జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ది అధికారి కే రాజ్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. షెడ్యూల్ కులాల ప్రతినిదుల నుండి షెడ్యూల్ కులాల ఉప వర్గీకరణపై కరీంనగర్ కలెక్టరేట్ లో ఉదయం 11 గంటల నుండి 2 గంటల వరకు వినతులు స్వీకరిస్తారని వివరించారు.

## చలి తీవ్రతకు స్వీయ రక్షణ చర్యలు తీసుకోవాలి

**సూర్య జగిత్యాల**



జిల్లాలో ఉష్ణోగ్రతలు పడిపో తుండడంతో చలి తీవ్రత పెరుగుతోందని జిల్లా నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్ ప్రోగ్రాం అధికారిని డాక్టర్ అర్చన తెలిపారు. సాయంత్రం నాలుగు గంటలకే శీతల గాలులు వీస్తున్నాయి. ఉదయం తొమ్మిది దాటినా వణుకు తగ్గడంలేదు. రెండు రోజులుగా పగటి పూట కూడా చలి విపరీతంగా పెరుగుతోంది. దీంతో చిన్నారులు, వృద్దులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రధా నంగా శ్వాసకోశ వ్యాధిగ్రస్తులు ఇళ్ల నుంచి బయటికి రావాలంటేనే భయపడుతున్నారు. కొన్నిచోట్ల ఉదయం పది గంటల వరకూ మంచు కురుస్తున్నది. దీనితో చలి తీవ్రత బాగా పెరిగింది. స్వీయ రక్షణ చర్యలు తీసుకోవలని సూచించారు. జిల్లా వ్యాప్తం గా వారం రోజులుగా పగటి పూట ఎండ కొట్టినా చలిమాత్రం తగ్గలేదు. గ్రామీణ ప్రాంతాల్లో చలి తీవ్రత మరీ ఎక్కువగా ఉంటుంది.తీసుకోవాల్సిన జాగ్రత్తలు చల్లని పదార్థాలు, నీరు, పానీయాలు, బయటి పదార్థాలకు దూరంగా ఉండాలి. చిన్నారులు, బాలింతలు, గర్భిణులు, వృద్దులు మరియు శ్వాసకోశ వ్యాధులతో ఇబ్బంది పడే రోగులుసాయంత్రం ఆరు గంటల నుంచి ఉదయం 10 గంటల వరకు తలకు, చెవులకు చలి తగలకుండా మంకీ క్యాపులు, స్వెట్టర్లు ధరించాలి. ఉదయం, సాయంత్రం వేళలో ప్రజలు ద్విచక్ర వాహనాలపై వెళ్లే వారు చేతులకు గ్లౌజులు, కాళ్లకు సాక్స్ ,బూట్లు, స్వెట్టర్లు వేసుకోవాలి. వీలైనంత వరకు ఉదయం 9 గంటల తర్వాత, సాయంత్రం 5 గంట ల్లోపే పనులు ముగించుకోవాలని ఆమె పేర్కొన్నారు.

## తనుగుల రైతు వేదికలో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్

**సూర్య జమ్మికుంట రూరల్**



జమ్మికుంట మండలంలోని తనుగుల గ్రామంలో గల రైతు వేదికలో మంగళవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సిజెటిఎస్ఏయు శాస్త్రవేత్తల చేత యాసంగి సాగు చేసే వివిధ పంటల్లో ఆశించే వివిధ రకాల తెగుళ్ల నివారణ పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిడిఏ (ఏడీఏ) చత్రునాయక్, మండల వ్యవసాయ అధికారి ఖాదర్ హుస్సేన్, ఏఈఓలు మహేందర్, అచ్యుత్, రాం ప్రసాద్, రాజేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్లను ప్రతి ఒక్కరూ గౌరవించాలి

## - జిల్లా ట్రెజరీ అధికారి సీ.హెచ్. సోఫియా

సూర్య జగిత్యాల

పెన్షనర్లను ప్రతి ఒక్కరూ గౌరవించాలని జిల్లా ట్రెజరీ అధికారి సీ.హెచ్. సోఫియా అన్నారు. జిల్లా కేంద్రంలో తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సీనియర్ సిటీజెన్స్ కౌన్సెలింగ్ కేంద్రంలో మంగళవారం జరిగిన జాతీయ పెన్షనర్ల దినోత్సవంలో ముఖ్యఅతిథిగా సోఫియా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి పెన్షనర్ల పితామహుడు నకారా చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. 86 మంది విశిష్ట పెన్షనర్లను పురస్కారాలతో ఘనంగా సన్మానించారు. పెన్షనర్లకు పొదుపు పథకాలపై ఐ.సి.ఐ.సి.ఎస్.బ్యాంకు మేనేజర్ రాజ్ కుమార్, సఖీ సేవలపై అడ్మిన్ లావణ్య లు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ట్రెజరీ అధికారి సోఫియా మాట్లాడుతూ కనీస సదుపాయాలు లేని మారుమూల ప్రాంతాల్లో ఉద్యోగులు, పెన్షనర్లు ప్రజలకు సేవలందిస్తూ ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతం చేశారన్నారు. ప్రస్తుతం పెన్షనర్ల



సమస్యల పరిష్కారానికి, గతంలో ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి హరి అశోక్ కుమార్ చేస్తున్న వివిధ సామాజిక సేవలను, సంఘ సభ్యులను అభినందించారు. జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి తమ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో రాజీలేని పోరాడిన చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సత్వరం స్పందించి పెన్షనర్లకు ప్రతి నెల మొదటి తేదీనే పెన్షన్లు అందించడం హర్షణీయమన్నారు. అలాగే పెండింగ్ డి.ఏ.లు విడుదల చేయాలని, పీ.ఆర్.సి.ఫిట్మెంట్ 52 శాతం ఇవ్వాలని, అన్ని కార్పోరేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత వైద్య సేవలు అందించాలని, రిటైర్మెంట్ ప్రయోజనాలు సత్వరం చెల్లించాలని, తదితర ప్రధాన డిమాండ్లతో పాటు,కేంద్ర ప్రభుత్వం పెన్షనర్లకు ఆదాయపు పన్ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎ.టి.ఓ.మధు కుమార్, ఎస్.టి.ఓ.గణేష్,అసిస్టెంట్ రవి, జిల్లా పెన్షనర్స్ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,సహాయ అధ్యక్షుడు పి.హన్మంత రెడ్డి,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు వి.ప్రకాష్ రావు, ఎం.డి. యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి పి.ఆశోక్ రావు, సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్, జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్, ధర్మపురి యూనిట్ అధ్యక్షుడు కంద్లే గంగాధర్,కార్యదర్శి దుబ్బేశం, మెట్పల్లి అధ్యక్షుడు వి.ప్రభాకర్ రావు,రాయికల్ అధ్యక్షుడు వై.వేణుగోపాల్ రావు,మల్యాల అధ్యక్షుడు యాకూబ్, కార్యదర్శి వీరారెడ్డి, తొగిటి గంగాదర్, కె.సుధాకర్, కరుణ, విజయలక్ష్మి, జిల్లాలోని వివిధ మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## క్షయ నివారణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

### - జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్

సూర్య జగిత్యాల అర్బన్



క్షయ నివారణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ అన్నారు. జగిత్యాల అర్బన్ ఆరోగ్య కేంద్రంలో క్షయ విజేతలకు టీబి అలర్ట్ ఇండియా, ఇంపాక్ట్ ఇండియా ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఒక్క రోజు శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా క్షయ వ్యాధి లక్షణాలు, నివారణ, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలపై వివరించారు. గతంలో క్షయ వ్యాధికి గురై సంపూర్ణంగా చికిత్స వాడి కోలుకున్న టీబీ ఛాంపియన్స్(క్షయ విజేత)లు గ్రామాల్లో అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి స్వాతి,డీపీపీఎమ్ కట్ట హరీష్, ఎం. శ్రీనివాస్ టీబీ అలర్ట్ ఇండియా జిల్లా బాధ్యులు అనిల్ ఎస్టిఎస్ శ్రీనివాస్, సృజన్, మధు, మహేష్ పాల్గొన్నారు.

## లగచర్ల రైతులను బేషరతుగా విడుదల చేయాలి

సూర్య ఎండపల్లి



తెలంగాణ రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షులు కే.టీ.ఆర్ పిలుపు మేరకు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశానుసారంగా ఎండపల్లి మండలంలోని సూరారం గ్రామంలో బారాస మండల అధ్యక్షులు సింహచలం జగన్ ఆధ్వర్యంలో నిరసన తెలియ జేస్తూ,లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, జైల్ లో ఉన్నా రైతులను,బేషరతుగా వెంటనే విడుదల చేయాలని,అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తూ నిరసన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు, ఉప్పు రాజయ్య,గాదం భాస్కర్, ఉప్పు మల్లేశం,గాజుల మల్లేశం, పడిదేం వెంకటేష్, చింతల తిరుపతి, గంధం తిరుపతి, గంధం రవి, కొమ్ము సంజీవ్ , అరకిల్ల మహేందర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## రైతులు ఐకమత్యంగా ఉంటే అద్భుతాలు సాధించవచ్చు

### - సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ

సూర్య జగిత్యాల



రైతులు ఐకమత్యంగా ఉంటే అద్భుతాలు సాధించవచ్చునని సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ అన్నారు. మంగళవారం జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ లో రైతు ఉత్పత్తిదారుల కంపెనీ, లక్ష్మీపూర్ రైతు పరస్పర సహాయక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రైతులు ఏర్పాటు చేసుకున్న సహకార సంఘాన్ని, గోడౌన్ ను పరిశీలించి రైతులతో కలిసి కాసేపు ముచ్చటించి పంటల ఉత్పత్తి, మార్కెటింగ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జేడీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పండించిన పంటను డైరెక్ట్గా దళారులకి అమ్ముకోకుండా ఫుడ్ ప్రాసెసింగ్ చేయడం వల్ల అధిక లాభాలు పొందవచ్చునని తెలిపారు. రైతులు ఒకే రకమైన పంటలు వెయకుండా పంట మార్పిడి పద్ధతిని అవలంబించాలని అయితే ఇతర ప్రాంతాల రైతులతో పోల్చుకుంటే లక్ష్మీపూర్ రైతులు రకరకాల పంటలు పండించడం సంతోషంగా ఉందన్నారు. మోతాదుకు మించి క్రిమిసంహారక మందులు వాడటం వల్ల భూమిలో సాంద్రత దెబ్బతిని పంటలు పండే అవకాశం లేకుండా పోతుందన్నారు. రైతులు సేంద్రియ ఎరువులతో వ్యవసాయం చేయడం వల్ల ఆరోగ్యకరమైన జీవనాన్ని కొనసాగించవచ్చునని చెప్పారు. క్రమ క్రమంగా వ్యవసాయం చేసే వారి సంఖ్య తగ్గిపోతుందని ఈ దేశానికి సరిపడా పంట ఉత్పత్తి చేయాలంటే యువత వ్యవసాయం వైపు మళ్లాలని సూచించారు. రైతులు వ్యాపార ధోరణిలో ఆలోచించి తమ ఉత్పత్తులను ఇతర దేశాలకు లేదా ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేయాలని అందుకు ప్రభుత్వాలు సహకరించాలన్నారు. ఏక్కడెక్కడ ఏ రకమైన పంటలు పండుతాయో అక్కడ ప్రభుత్వం ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తే రైతులకు మేలు జరుగుతుందని అన్నారు. ప్రభుత్వాలు రైతులకు అన్నింటిలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంఎస్పి పెంచాలని కోరారు. లక్ష్మీపూర్ గ్రామ రైతులు రాష్ట్రంలోని ఇతర రైతులకు ఆదర్శంగా ఉన్నారని అదే ధోరణి కొనసాగించి ఆకాక్షించారు.

## హిమ్మత్ రావుపేటలో అంబేద్కర్‌కు వినతి పత్రం

సూర్య కొడిమ్యాల



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని హిమ్మత్ రావుపేట గ్రామంలో సీనియర్ నాయకులు పునుగోటి కృష్ణారావు ఆధ్వర్యంలో లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి వారి పైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ అణిచివేత విధానాలకు నిరసనగ రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ హిమ్మత్ రావుపేటలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేసినారు. ఈ కార్యక్రమంలో హిమ్మత్ రావుపేట గ్రామ రైతులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ భవనాలకు ప్రొసిడింగ్ పత్రాలను అందజేసిన సురభి నవీన్

సూర్య- కోరుట్ల



కోరుట్ల పట్టణంలో విలీన గ్రామమైన ఏ కీన్ పూర్ 6వ వార్డ్‌కి ఎంపీ లాడ్స్ నుండి మంజూరైన ముది రాజ్ సంఘానికి 3 లక్ష లు, మాదిగ సంఘానికి 3లక్షలు కమ్యూనిటి హాల్స్ కోసం ప్రొసిడింగ్ కాపీలను సంఘ సభ్యులకు మంగళ వారంబీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయ కులు సురభి నవీన్ కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కోరుట్ల పట్టణ కౌన్సిలర్స్ పెండెం గణేష్, మాడవేని నరేష్,బీజేపీ ఎస్ సిమోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సారుపాక రమేష్,జగిత్యాల జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి ఇందూరి తిరుమలవాసు,బీజేపీ జిల్లా ఓ బి సి ప్రధాన కార్యదర్శి, జిల్లా ముదిరాజ్ యూత్ అధ్యక్షులు ఉరుమడ్ల చరణ్,కోరుట్ల పట్టణ బీజేపీ ఉపాధ్యక్షులు ఎర్ర రాజేందర్,బీజేపీ సినియర్ నాయకులు గండే నవీన్, ఇల్లుటపు రమేష్, గుద్దేటి రాజేందర్,జాగిలం భాస్కర్,జాగిలం శంకర్, ఉరుమళ్ళ శ్రీనివాస్,ఉరుమళ్ళ వెంకటి,షొప్పరి రవి,సొప్పరి శంకర్, జాగిలం వేణు,కరుణాకర్,జాగిలం లక్ష్మి నర్సయ్య,దొంతుల సత్తయ్య, ఎల్లల నారాయ ణ రెడ్డి, నీలగిరి సాయి కుమార్,నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఆన్లైన్ నమోదు వివరాల పరిశీలన

సూర్య సారంగాపూర్



సారంగాపూర్ మండలంలోని పెంబట్ల కోనాపూర్ గ్రామంలో మంగళవారం ఎంపీడీవో గంగాధర్ డబుల్ బెడ్‌రూమ్ దరఖాస్తుదారుల ఆన్లైన్ నమోదు వివరాలను పరిశీలించారు. ప్రజా పాలనలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల వివరాల ను యాప్‌లో నమోదు చేయగా, అర్హులైన ప్రతి ఒక్క దరఖాస్తుదారుల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని ఎంపీడీవో గంగాధర్ అన్నారు. వీలైనంత తొందరగా దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను యాప్‌లో నమోదు చేయాలని పంచాయతీ కార్యదర్శులు సూచించారు. పెంబట్ల కోనాపూర్ గ్రామాల్లోని నర్సరీలను ఆయన పరిశీలించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారు.

## స్కానింగ్ సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేసిన మాతా శిశు సంరక్షణ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి

సూర్య జగిత్యాల



జిల్లాలోని పలు స్కానింగ్ సెంటర్లను మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్కానింగ్ సెంటర్లు నిబంధనలకు లోబడి పని చేయాలని ఎవరైనా లింగ నిర్ధారణ చేస్తే కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ప్రతి నెల ఫామ్ ఎఫ్ ఆన్లైన్లో సమర్పించి 5వ తేదీ లోపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో సమర్పించవలసిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పిసిపి ఎన్ డిటి టీమ్ మెంబర్స్ భూమేశ్వర్, రాజేశం, హెల్త్ సూపర్వైజర్ శ్యామ్ పాల్గొన్నారు.

## ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన

సూర్య ఇబ్రహీంపట్నం



లయన్స్ క్లబ్ ఇబ్రహీంపట్నం ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ డాక్టర్ భాస్కర్ మాడేకర్ చారిటబుల్ ఐ హాస్పిటల్ రేకుర్తి చైర్మన్ కొండ వేణుమూర్తి వైస్ చైర్మన్ చిదుర సురేష్ సహ కారంతో వర్ష కొండ గ్రామంలో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని క్లబ్ అధ్యక్షుడు శాంత భూషణ్, రేకుర్తి వైద్యులు డాక్టర్ ప్రభాకర్ తో కలిసి ప్రారంభించారు రేకుర్తి వైద్యులు ప్రభాకర్ 72 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 26 మందిని ఆపరేషన్ కి ప్రత్యేక బస్‌లో రేకుర్తి కంటి ఆసుపత్రి కి తరలించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ బొనగిరి భూమేష్, మాజీ అధ్యక్షులు నెమురి సత్య నారాయణ, ఏలేటి చిన్నారెడ్డి, సభ్యులు, రెబ్బాటి రాజశేఖర్, దొంతుల తుక్కారాం, పొనకంటి వెంకట్, గుజ్జేరి గణేష్, మంగలిపల్లి లక్ష్మణ్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

పెద్దపల్లి

బుధవారం 18 డిసెంబర్ 2024 5


# కళానాయకుల కవాతు విజయవంతం చేయాలి



**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ఈ నెల 27 నుంచి జనవరి 27 వరకు కళానాయకుల కవాతులో మాదిగలంతా పాల్గొని విజయవంతం చేయాలని ప్రజా గాయకుడు రామంచ భరత్ పిలుపునిచ్చారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ కోసం 30 ఏళ్లుగా ఎమ్మార్పీఎస్ జెండా పట్టుకుని మందకృష్ణ మాదిగ పోరాడు తున్నారని, వారు చేపట్టనున్న కవాతుకు మద్దతుగా మాదిగలంతా సహకరించాలని భరత్ కోరారు. దేశంలో అన్ని వర్గాల ప్రజలు వర్గీకరణకు మద్దతు తెలిపారని అన్నారు. ఎస్సీలలో ఉన్న 59 కులాల్లో కేవలం ఒక కులం మాత్రమే వ్యతిరేకంగా ఉందన్నారు. అన్ని ఉద్యమాల్లో రాజకీయ పార్టీల గెలుపు ఓటములలో మాదిగ కళాకారుల పాత్ర ఉందని చెప్పారు. ఎన్నో మంచి చెడులలో ఎందరికో డప్పు కొట్టి పాట పాడామని, ఇప్పుడు మొట్టమొదటిసారిగా తమ హక్కుల సాధన కోసం డప్పులు కొట్టబోతున్నామని పేర్కొన్నారు. కళానాయకుల కవాతు కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రారంభించనున్నారని తెలిపారు. ఎమ్మెస్పీ రాష్ట్ర కో ఆర్డినేటర్ ఇంజం వెంకటస్వామి మాట్లాడుతూ ఈ కవాతు కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు, మాదిగ మేధావులు, ఉద్యోగులైన జాతి బిడ్డలను గౌరవించుకుంటూ వారిని సన్మానం చేస్తామని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్గీకరణ చేస్తానని హామీ ఇవ్వడంతో బలమైన ఆకాంక్షను తెలియజేసేందుకు మొదటిసారి తమ హక్కుల కోసం డప్పు కొట్టబోతున్నట్లు తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని మాదిగలు, మాదిగ ఉపకులాల కళానాయకులంతా విధిగా పాల్గొనాలని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు గుండా థామస్, మహా ప్రదర్శన రాష్ట్ర కోఆర్డినేటర్ ముక్కెర సంపత్ కుమార్, ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షులు మంథని చందు, నాయకులు అంబాల రాజేందర్, వడ్డేపల్లి బాలన్న, డప్పు కళాబృందాల పెద్దపెల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి, మడిపల్లి దశరథం, ఎమ్మెస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి కన్నూరి అంజు, ప్రజా గాయకులు ఏట రవన్న, గాజుల రమేష్, గోదావరి కళా సంఘాల జాయింట్ సెక్రెటరీ అగ్గిమల్ల కొమురయ్య, డప్పు కళా సంఘాల నాయకులు, ప్రజా గాయకుడు తూండ్ల రాజయ్య, సిరిసిల్ల శంకర్, బర్ల తిరుపతి, వడ్లకొండ రవి వర్మ, కొండ్ర సునీత, ఏట మమత, పొట్ల రమేష్, మామిడి విష్ణు, అక్కపాక మహేష్, ఏట సంపత్, గడ్డం రామచంద్రం, దూడపాక సతీష్, చిలుముల వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# 31 లోపు మైనార్టీ మహిళలు ఉచిత కుట్టు మిషన్ల కొరకు దరఖాస్తు చేసుకోవాలి

**- జిల్లా ఇంచార్జి మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి జే. రంగా రెడ్డి**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

డిసెంబర్ 31 లోపు మైనార్టీ మహిళలు ఉచిత కుట్టు మిషన్ల కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఇంఛార్జి మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి జే.రంగా రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ వారు ఇందిరమ్మ మహిళా శక్తి పథకం ద్వారా ఉచిత కుట్టు మిషన్లు అందిస్తున్నారని, జిల్లాలో ఉన్న మైనార్టీ మహిళలు (ముస్లిం, క్రిస్టియన్, సిక్కులు, బుద్ధిస్ట్, జైన్స్, పార్సిస్) డిసెంబర్ 31 లోగా tgobmms.cgg.gov.in ద్వారా దరఖాస్తు చేసుకొని ఆ దరఖాస్తు హార్డ్ కాపీ జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి కార్యాలయం పెద్దపల్లినందు అందించాలని అన్నారు.ఉచిత కుట్టు మిషన్ల కోసం దరఖాస్తుతో పాటు తెల్ల రేషన్ కార్డ్ లేదా ఆహార భద్రత కార్డ్ లేదా గ్రామీణ ప్రాంతంలో 1,50,000, పట్టణ ప్రాంతాలు రెండు లక్షలకు పెంచకుండా వార్షికాదాయ ధ్రువీకరణ పత్రం, 18 నుంచి 55 సంవత్సరాల మధ్య వయసు ఉండాలని, తెలంగాణ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ లేదా ఏదైనా ప్రభుత్వ గుర్తింపు పొందిన ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ద్వారా కచ్చితంగా టైలరింగ్ కోర్స్ నేర్చుకుని టైలరింగ్ సర్టిఫికెట్ కలిగి ఉండాలని, ఒక కుటుంబానికి ఒక కుట్టు మిషన్ మాత్రమే ఇవ్వబడుతుందని, కనీసం 5వ తరగతి విద్యార్హత ఉండాలని అన్నారు.ఆసక్తి అర్హత గల మహిళలు డిసెంబర్ 31 లోగా దరఖాస్తు చేసుకోవాలని, నిరుద్యోగ నిరుపేద మహిళలు విడాకులు తీసుకున్న మహిళలు వితంతువులు అనాథ మరియు ఒంటరి మహిళలకు ప్రాధాన్య ఇవ్వ పడుతుందని జిల్లా ఇంఛార్జి మైనార్టీ సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఇందిరమ్మ గృహ దరఖాస్తులు 9430

**- సర్వే ప్రారంభించిన అధికారులు**



**సూర్య సెంటినరీ కాలనీ**

రామగిరి మండలంలో ఇందిరమ్మ గృహాల సర్వే వేగవంతమైంది. 17 గ్రామ పంచాయతీలలో 9430 మంది ఇందిరమ్మ గృహాలకు దరఖాస్తులు చేసుకున్నారు. బేగంపేట 963 మంది జల్లారం 492 మంది, కల్వచర్ల 1282 మంది, ముస్త్యాల 382 మంది, నాగ పల్లి 572 మంది, పెద్దంపేట 480 మంది, రత్నాపూర్ 734 మంది, సుందిళ్ల 945 మంది, ఆదివారం పేట 428 మంది, బుధవారం పేట 353 మంది, లద్నాపూర్ 599 మంది, నవాబ్ పేట 253 మంది, చందనాపూర్ 295 మంది, లొంక కేసారం 169 మంది,వన్నూరు 612 మంది, రాజాపూర్ 340 మంది దరఖాస్తులు చేసుకున్నారు. కాగా ఎంపీడీఓ బ్రెద్ది శైలజ రాణి ఆధ్వర్యంలో గ్రామాలలో ఇంటింటా ఇందిరమ్మ సర్వే ప్రారంభమైంది. ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు దరఖాస్తు చేసుకున్న వారింటికి వెళ్లి వారి వివరాలతో ఫోటో క్యాప్చరింగ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ దేవరకొండ ఉమేష్, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి స్పందన

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలంలోని రంగాపూర్ గ్రామంలో పెద్దపల్లి ఎం ఎంఎస్ ఆసుపత్రి ఆధ్వర్యంలో మంగళ వారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి స్పందన లభించింది. డాక్టర్ మొయిన్ పాషా ఆధ్వర్యంలో సుమారు 150 మందికి వివిధ రకాల వైద్య పరీక్షల చేశారు. బిపి, షుగర్, థైరాయిడ్, ఇతరత్రా రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వైద్య సలహాలు, సూచనలు చేశారు. ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ ప్రజలకు అవగాహన కల్పించారు. ఆహారపు అలవాట్లను ఆరోగ్యానికి అనుగుణంగా మార్చుకోవాలని వివరించారు. ఈ శిబిరంలో సిబ్బంది ప్రీతి, సానియా, జోగేష్, సుమన్, నాజోఫర్ పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగులకు మద్దతు

**- ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ**

**సూర్య-పెద్దపల్లి రూరల్**



తెలంగాణ రాష్ట్రంలో పని చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులకు న్యాయం చేయాలని కరీంనగర్ ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. పెద్దపల్లిలో సమగ్ర శిక్ష ఉద్యోగుల నిర్వహిస్తున్న దీక్షా శిబిరాన్ని మంగళవారం ఆయన సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ కాంట్రాక్టు ఉద్యోగులందరిని రెగ్యులర్ చేయాలని, గతంలో సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన హామీ అమలు చేయాలని అన్నారు. పెటా జిల్లా అధ్యక్షులు వేల్పుల సురేందర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రవి దీక్షా శిబిరాన్ని సందర్శించి మద్దతు ప్రకటించారు. ఆందోళనలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జెఏసీ జిల్లా అధ్యక్షులు తిప్పని తిరుపతి, కెజిబివి రాష్ట్ర నాయకులు రాజ్ కుమార్, పెద్దపల్లి మండల అధ్యక్షుడు సుందరగిరి శ్రీనివాస్, సమగ్ర శిక్ష ఉద్యోగులు, పాల్గొన్నారు.

# జాతీయ అవార్డు అందుకున్న మద్దెల దినేష్

**సూర్య-గోదావరిఖని**

బహుజన సాహిత్య అకాడమీ 17వ నేషనల్ కాన్ఫరెన్స్లో భీంరావ్ రాంజీ అంబేద్కర్ జాతీయ అవార్డును దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ మరియు ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ అందుకున్నారు. ఆదివారం దేశ రాజధాని ఢిల్లీలో ఆంధ్ర అసోసియేషన్ ఆడిటోరియంలో జరిగిన కాన్ఫరెన్స్లో ఇట్టి అవార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా దినేష్ మాట్లాడుతూ తాను చేసిన సేవలను గుర్తించి బిఎస్ఏ నిర్వాహకులు నల్ల రాధ కృష్ణ అవార్డు అందజేయడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ అవార్డుతో తనపై మరింత సామాజిక బాధ్యత పెరిగిందని, కాన్షిరాం సోదరి స్వర్ణకౌర్ ను మర్యాద పూర్వకంగా కలవడం మరింత సంతోషాన్ని కలిగించిందని అన్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతం లో విద్యా, వైద్యం, ఉపాధి హక్కుల కోసం వివిధ నిమ్న వర్గాలకు చెందిన సామాజిక, ఆర్థిక సమస్యలను సంబంధిత అధికారులతో పాటు ప్రభుత్వ పెద్దలతో చట్ట బద్ధంగా,న్యాయంగా ముందుకు వెళుతూ మాట్లాడి పరిష్కారం చూపెట్టడం జరుగుతుందని అన్నారు.

# సర్వే చేసి దారి ఇప్పించాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ఓదెల మండల కేంద్రంలో రేవుల కుంట చెరువు ప్రాంతంలో వ్యవసాయ భూములకు వెళ్లేందుకు రైతులకు దారి ఇప్పించాలని గ్రామానికి చెందిన తాటికొండ రమేష్, తాటికొండ కృష్ణమా చారి, తాటికొండ వెంకటేశ్వర్లు అధికారులను కోరారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రేవులకుంటకు వెళ్ళే దారి ఆక్రమణకు గురైందని జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దారి విషయంపై ఓదెల తహసీల్దారుకు విన్నవించినా ఫలితం లేదని వాపోయారు. దారి ఆక్రమణ వల్ల రైతులు పంటపొలాలకు వెళ్ళడానికి ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. సర్వేయర్ ద్వారా సర్వే నిర్వహించి సర్వే నెంబరు 943లో భూములకు వెళ్ళడానికి దారి ఇప్పించాలని కలెక్టరును కోరారు.

# బాధిత కుటుంబాలకు మాజీ ఎంపీపీ పరామర్శ

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పందిళ్ళ, రాయపేట, ఆశన్నపల్లి, మంగపేట గ్రామాల్లో పలువురు వివిధ కారణాలు, అనారోగ్య రీత్యా మృతిచెందగా బాధిత కుటుంబ సభ్యులను కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతి చెందిన వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.ఆయన వెంట మాజీ సర్పంచులు ఎండి కలిముద్దీన్, అటికం శంకర్ గౌడ్, మంద వెంకన్న, మాజీ ఎంపిటిసి రావి సదానందం, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివ రామకృష్ణ, యూత్ కాంగ్రెస్ నాయకుడు కూస సతీష్, కొనుకటి శ్రీకాంత్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ సిబ్బంది అరెస్టు

**సూర్య సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ గ్రామ పంచాయతీ కారో బార్లను ముందస్తు జాగ్రత్తగా అదుపులోకి తీసుకోవడం జరిగింది. చలో అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న గ్రామపంచాయతీ సిబ్బందిని పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. గత మూడు నెలలుగా పెండింగ్ లో ఉన్న జీతాలను ఇవ్వాలని చలో అసెంబ్లీకి వెళ్తున్న కమాన్ పూర్ మండలంలోని పలు గ్రామాల గ్రామ పంచాయతి సిబ్బందిని పోలీసులు అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు. అరెస్ట్ అయిన వారిలో మండల అధ్యక్షుడు భూమయ్య, ప్రధాన కార్యదర్శి భీమరాజు, రమేష్, శంకర్, సంతోష్, సాకేత్, విజయేందర్ తదితరులు ఉన్నారు.

# మోకాళ్లపై నిలబడి సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన

## - 8 రోజులకు చేరిన సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఎనిమిదో రోజు మోకాళ్లపై నిలబడి, బతుకమ్మ ఆడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు నరహరి సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న నిరవధిక సమ్మెకు మంగళవారం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఏడాది సెప్టెంబర్ 13న పిసిసి అధ్యక్షుని హోదాలో ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగులు హనుమకొండలో ఏకశిల పార్క్ వద్ద చేస్తున్న దీక్ష శిబిరాన్ని సందర్శించి కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే వందరోజుల్లో సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల ప్రధాన డిమాండ్లు అయిన మినిమం టైమ్ స్కేల్, జీవిత భీమా, హెల్త్ కార్డులు, సమగ్ర శిక్ష మహిళా ఉద్యోగులకు 108 రోజులు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు, 61 సంవత్సరాలు నిండిన ఉద్యోగులకు 20 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్స్, మరణించిన ఉద్యోగ కుటుంబాలకు 15 లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ మహిళా ఉద్యోగుల మాదిరిగా అన్ని రకాల సెలవులు ప్రభుత్వం వెంటనే ప్రకటించి వారి జీవితాలలో ఆనందాలు, వెలుగులు నింపాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు చాలీచాలని వేతనంతో అత్యంత దుర్భర పరిస్థితులలో జీవనం గడుపుతున్నారని, వారికి కనీస వేతనాలు ప్రకటించి అందిస్తే వారు ఆనందంగా వారి వృత్తి నిర్వహణలో ప్రభుత్వానికి, ఇటు ఉపాధ్యాయులకు మధ్య వారధిగా ఉంటూ కార్యనిర్వహణలో అంకిత భావంతో పాల్గొంటారని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు బెజ్జంకి ఆంజనేయులు, జిల్లా అధ్యక్షులు గుండా రాజిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మహేశ్, జిల్లా ఉపాధ్యక్షులు రమేష్, రవిచంద్ర, బి. శ్రీకాంత్, కేజీబీవీ ప్రత్యేక అధికారులు ఎం. అజిత, బి రమాదేవి, ఎన్ పూర్ణిమ గౌతమి, పి.మాధవి, పి కిరణ్ జ్యోతి, ఎం స్వప్న, ఏ సునీత, పి కవిత, వై.భార్గవి, ఇ.లావణ్య, కే. సుప్రియ, కే.రజిత, జి పుష్కరాణి, కె మధులత, ఉపాధ్యక్షులు వరలక్ష్మి, నీరజ, రవిచందర్, ఆంజనేయులు, వెంకటేష్, శ్రీకన్య, బి. రమేష్, పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని అడ్డుకున్న పోలీసులు

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోనీ గ్రామపంచాయతీలో పనిచేస్తున్నటువంటి సిబ్బంది మంగళవారం చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్తుండగా తిమ్మాపూర్ పోలీస్ సిబ్బంది మండలంలోని గ్రామపంచాయతీలలో పనిచేస్తున్నటువంటి సిబ్బందిని అరెస్టులు చేసి స్టేషన్కు తరలించడం జరిగింది. వీరికి మద్దతుగా సీపీఐ తిమ్మాపూర్ మండల కార్యదర్శి బోయిని తిరుపతి అలాగే పిట్టల శ్రీనివాస్ AITUC జిల్లా ఉపాధ్యక్షులు కార్మికులకు సంఘీభావం తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రామపంచాయతీలో పనిచేస్తున్న సిబ్బంది అందర్నీ పర్మినెంట్ చేయాలి, పంచాయతీ సిబ్బంది అందరికీ ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి అని అన్నారు. ట్రెజరీ ద్వారా వేతనాలు చెల్లించాలి, ఒకటవ పిఆర్సిలో నిర్ణయించిన ప్రకారం బేసిక్ వేతనం 19,500 వేతనంగా చెల్లించాలి ఆలోపు జీవో నెంబర్ 60 ప్రకారం స్వీపర్లకు 15,600 పంప్ ఆపరేటర్లు ఎలక్ట్రిషన్లు డ్రైవర్లు కారోబార్ బిల్ కలెక్టర్లకు 19,500 చెల్లించాలి జీవో నెంబర్ 51ని సవరించాలి మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలి పాత కేటగిరీలు అన్నింటిని యధావిధిగా కొనసాగించాలి అని అన్నారు. విధి నిర్వహణలో ప్రమాదం జరిగి మరణించిన సిబ్బంది కుటుంబానికి 10 లక్షల నష్టపరిహారాన్ని ప్రభుత్వం ఇవ్వాలి. 2011 జనాభా లెక్కల ప్రకారం కాకుండా అవసర ప్రతిపాదికన కార్మికులను తీసుకోవాలి ప్రస్తుతం పని చేస్తున్న వారందరికీ సమాన వేతనాలు ఇవ్వాలి. ప్రమాద బీమా గ్రావిటీ ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇవ్వాలి. ప్రమాదంలో మరణించిన కార్మికుని దహన సంస్కారాలకు 30,000ఆర్థిక సహాయం అందించాలి వారాంతపు సెలవు పండుగ సెలవులు జాతీయ ఆర్జిత సెలవు దినాలను అమలు చేయాలి. ట్రాక్టర్ డ్రైవర్లకు పంచాయతీ ద్వారానే డ్రైవింగ్ లైసెన్సులు ఇప్పించాలి అని అన్నారు. రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న సిబ్బందికి ప్రభుత్వమే ప్రత్యేక బడ్జెట్ కేటాయించి సబ్ ట్రెజరీ ఆఫీస్ ద్వారా వేతనాలు చెల్లించాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల శ్రీనివాస్ తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం గౌరవాధ్యక్షులు నారదాసు ఆగం రావు, అధ్యక్షులు బుడిగే అంజయ్య, ఉపాధ్యక్షులు పప్పు శ్రీనివాస్, కోశాధికారి పాతకుల అంజయ్య, కార్మికులు గోదారి శ్రీనివాస్, గాజుల కుమారస్వామి, దుర్గం శంకర్, దప్పు రామచంద్రం,ఉప్పులేటి అంజయ్య,బరిగెల మల్లవ్వ, స్రవంతి గ్రామపంచాయతీల సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

# పంచాయతీ కార్మికులకు అందని జీతాలు

## - ఆర్థిక ఇబ్బందులతో కార్మికుల కష్టాలు

**సూర్య, వీణవంక**



వీణవంక మండలంలోని ఆయా గ్రామ పంచాయతీలలో పని చేసే కార్మికులకు గత ఐదు నెలల నుండి ప్రభుత్వం నుండి జీతాలు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కార్మికులకు జీతాలు రాకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారిందని సతమతం అవుతున్నారు. పంచాయతీలో పారిశుధ్య, ఇతర విభాగాల కార్మికులకు ఐదు నెలలుగా జీతాలు రాక చాలీచాలని వేతనాలతో బతుకీడుస్తున్న కార్మికులకు నెలనెలా జీతం రాక అప్పులపాలవుతున్నారు. అసలే తక్కువ జీతాలు ఇస్తు న్న వాటిని కూడా నెలనెలా చెల్లించకపోవడంతో కార్మికులు ఆర్థిక ఇబ్బం దులతో, తినీ తినక విధులకు హాజరవుతున్నారు. సమస్యలపై అధికారులు, ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న పట్టించుకోవడం లేదని కార్మికులు, సంఘాల నాయకులు వాపోతున్నారు. గ్రామ పంచాయతీల్లో పారిశుధ్య నిర్వహణలో ప్రధానపాత్ర పోషించే కార్మికుల బతుకులు దుర్భ రంగా మారిందని, చాలీచాలని వేతనాలతో కాలం వెళ్లదీస్తున్నట్లు, కార్మికు లకు నెలనెలా ఇవ్వాల్సిన వేతనాలను నెలల తరబడి ఇవ్వకపోవడంతో అప్పు చేసి కుటుంబాలను పోషించుకుంటున్నారు. సమయపాలన లేకుండా ఉదయం నుంచి సాయంత్రం వరకు కార్మికులు ఏదో ఒక పని గ్రామ పంచాయతీ పరిధిలో చేస్తూనే ఉంటారు. ఎప్పటికైనా ప్రభుత్వం పర్మినెంట్ చేస్తుందనే ఆశతో కార్మికులు పని చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కనీస వేతనం చెల్లించాలని, నెలనెలా సరిగ్గా జీతాలు ఇచ్చే విధంగా కృషి చేయాలని కార్మికులు కోరుతున్నారు.

# లగచర్ల రైతుల పట్ల ప్రభుత్వ తీరు దుర్మార్గం

**సూర్య, హుజురాబాద్**



ప్రజాపాలన అందిస్తామని నమ్మబలికి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం లగచర్ల రైతుల విషయంలో వ్యవహరిస్తున్న తీరు దుర్మార్గమని పలువురు బిఆర్ఎస్ నాయకులు అన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంలో తహశీల్దార్ కార్యాలయం ముందు లగచర్ల రైతుల వ్యవహారం పై నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహశీల్దార్ కనకయ్యకు లగచర్ల రైతులను విడుదల చేయాలని వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విషయాల్లో నియంతృత్వ ధోరణిలో పని చేస్తుందని అన్నారు. న్యాయం కావాలని కోరితే వారి పట్ల దురుసుగా వ్యవహరించడమే కాకుండా అరెస్టులు చేసి జిల్లాలో పెడుతున్నారని అన్నారు. తన నియోజకవర్గమైన కొడంగల్ నియోజక వర్గంలోని లగచర్ల గ్రామ రైతులను 34 రోజులకు పైగా జైల్లో ఉంచడం సీఎం రేవంత్ రెడ్డికి సరికాదని అన్నారు. ఇప్పటికైనా రైతుల విషయంలో ప్రభుత్వ వైఖరి మార్చుకొని వారిని విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, మండల అధ్యక్షులు సంఘం ఐలయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, పాల కిషన్, గనిశెట్టి ఉమామహేశ్వర్, కొండ్ర నరేష్, ప్రతాప్ కృష్ణ, ఇమ్రాన్, టిఆర్ఎస్ నాయకులు అక్కినపల్లి శిరీష, సమ్మన్న, ధనవర్న రాజు, ఎర్ర రాజ్ కుమార్, ములుగు శ్రీను, విడపు అనురాగ్, మోరె మధు తదితరులు పాల్గొన్నారు.

# యాదవ సంఘం భవనానికి భూమి పూజ చేసి హైమాస్ లైట్లు ప్రారంభించిన సుడా చైర్మన్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ రూరల్ మండలం బొమ్మకల్ గ్రామంలో యాదవ సంఘం భవనానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పురుమళ్ల శ్రీనివాస్ తో కలిసి భూమి పూజ చేశారు అనంతరం రజ్వీచమన్ లోని కూడళ్ల వద్ద ఏర్పాటు చేసిన హైమాస్ లైట్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నగరంతో పాటు మున్సి పాలిటీలు మరియు గ్రామాలలో అవసరమైన దగ్గర కమ్యూనిటీ భవనాలు రోడ్లు,మురికి కాలువలు నిర్మించడానికి ప్రణాళికలు సిద్ధం చేశామని చెప్పా రు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని అందులో భాగంగానే పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగిందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. యాదవ సంఘ భవనానికి పది లక్షల రూపాయలు మరియు హైమాస్ లైట్లకు రెండున్నర లక్షలు మంజూ రు చేయడం జరిగిందని మూడు నెలల్లో పనులు పూర్తి చేస్తామని నరేందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ ఇంచార్జి పురుమళ్ళ శ్రీని వాస్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాంరెడ్డి రాంరెడ్డి,డిఈ రాజేంద్ర ప్రసాద్, ఏఈ రమేష్,సాయిని తిరుపతి, శ్రీధర్ రెడ్డి,రాజిరెడ్డి,కాల్వ మల్లేశం,కాల్వ మురళి,కాల్వ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# సౌత్ జోన్ బాక్సింగ్ పోటీలకు వాగ్దేవి విద్యార్థి ఎంపిక

**సూర్య కరీంనగర్ టౌన్**



ఈ నెల 26 నుండి 31వ తేదీ వరకు పంజాబ్ రాష్ట్రంలోని భతిందాలోని గురుకాశీ యూనివర్సిటీ లో జరిగే సౌత్ జోన్ అంతర్ యూనివర్శిటీ స్థాయి బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలకు కరీంనగర్ పట్టణంలోని స్థానిక వాగ్దేవి డిగ్రీ, పీజీ కళాశాలకు చెందిన పీజీ ప్రథమ సంవత్సరం విద్యార్థి మంజూర్ అలీ ఎంపికయ్యాడని వాగ్దేవి డిగ్రీ, పీజీ కళాశాల చైర్మన్ గోవిందవరం కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ గోవింద వరం కృష్ణ విద్యార్థిని అభినందించా రు. కళాశాల చైర్మన్ జి కృష్ణ మాట్లాడుతూ కళాశాలలోని విద్యార్థులకు విద్య తో పాటుగా పలు రకాల క్రీడల్లో శిక్షణ అందించి, వారిని యూనివ ర్సిటీ, జాతీయ స్థాయిలో పాల్గొనే విధంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా బాక్సింగ్ సౌత్ జోన్ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థి మంజూర్ అలీ ని కళాశాల ప్రిన్సిపాల్ పూరెళ్ల రాజశేఖర్ గౌడ్, పీజీ ఇంచార్జి పి రమేష్, పీడీ ఏ శ్రీనివాస్, అధ్యాపకులు అభినందించారు.

# రైతు నాయకులు చిట్కూరు శ్రీనివాస్ కుటుంబానికి కాంగ్రెస్ నేతల పరామర్శ

**సూర్య కొత్తపల్లి**



కొత్తపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు చిట్కూరి బీరయ్య,కొత్తపల్లి మండల రైతు సంఘం నాయకులు సామాజిక సేవకులు చిట్కూరి శ్రీనివాస్ తండ్రి రాయ మల్లు ఇటీవల కాలంలో మరణించడంతో వారి కుటుంబాన్ని పలువురు కాంగ్రెస్ నేతలు పరామర్శించి ధైర్యం నింపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం శ్రీనివాస్,పొన్నం శ్రీనివాస్, దుబ్బాసి కుమార్,భూస వీరు,ఇనుగంటి స్వామి,రాపర్తి రాజు, యాస్వాడ రాజు కుమార్, కుతాటి శ్రీనివాస్,కౌన్సిలర్ గున్నాల రమేష్,ఎండి సర్దార్,జైలుపోతుల వాసు, తదితరులు పాల్గొన్నారు.

# డిబిఎం -16 కాలువకు మరమ్మతులు చేయాలి

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ మార్కెట్ యార్డ్ నుండి రాఘవరెడ్డి పేట వరకు ఉండే డిబిఎం-16 కాలువకు మరమ్మత్తులు చేయాలని డిబిఎం-16 కాలువ మాజీ వైస్ చైర్మన్ సొల్లు బాబు కోరారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ మార్కెట్ కమిటీ నుండి డిబిఎం-16 కాలువ ప్రారంభమవుతుందని, రంగాపురం, శాలపల్లె, ఇందిరానగర్, ఇల్లంతకుంట మీదుగా సిరిసేడు నుండి రాఘవ రెడ్డి పేట వరకు డిబిఎం-16 కాలువ ఉంటుందని అన్నారు. ఈ కాలువ చాలా అధ్వాన్నంగా తయారయిందని, ముండ్ల పొద లు, చెట్లతో ఉండడంతో చివరి వరకు నీరందదని అన్నారు. సంబంధిత అధికారులు స్పందించి కాలువలు మరమ్మ్మతులు చేయాలని ఆయన కోరారు.

# పెన్షనర్స్ సమస్యలు పరిష్కరించే దిశగా కృషి

## - కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి

## - రిటైర్డ్ పోలీస్ అధికారులు నిర్వహించిన పెన్షనర్స్ డే లో పాల్గొన్న సీపీ

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ విద్యానగర్‌లోని ఓ ఫంక్షన్ హాలు నందు మంగళవారం నాడు రిటైర్డ్ పోలీస్ అధికారులు నిర్వహించిన పెన్షనర్స్ డే కార్యక్రమానికి కరీంనగర్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పోలీస్ కమిషనర్ తో పాటు ప్రొబేషనరీ ఐపీఎస్ యాదవ్ వసుంధర ఫౌరెబి పాల్గొన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన అతిథులకు పూల మొక్కలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమ ంలో పాల్గొన్న అధికారులంతా దాదాపు 35 నుండి 40 సంవత్సరాల పాటు పోలీస్ శాఖలో సేవలందించారన్నారు. వారి సేవలు ఎంతో గొప్పవన్నారు. ఎన్నో సంఘ విద్రోహ శక్తులకు ఎదురొడ్డి పోరాడటం వల్లే ఈ రోజు శాంతి భద్రతలు అదుపులో ఉన్నాయన్నారు. కొంతమంది అధికారులైతే విధినిర్వహణలో ప్రాణాలను సైతం కోల్పోయారన్నారు. వారి సేవలు ఎప్పటికీ చిరస్మరణీయం అన్నారు. ఇటీవల మరణించిన రిటైర్డ్ అధికారుల కొరకు రెండు నిమిషాల మౌనం



పాటించారు. రిటైర్డ్ పోలీస్ అధికారుల అసోసియేషన్ లో చేరి 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న 40 మంది అధికారులను పోలీస్ కమిషనర్ పూల మాల వేసి శాలువాతో సత్కరించారు. నూతనంగా పోలీస్ శాఖలో చేరిన అధికారులకు రిటైర్డ్ పోలీస్ అధికారుల సేవలు ఆదర్శమన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే పోలీస్ కమిషనర్ దృష్టికి తీసుకురావాలన్నారు. వెంటనే వాటిని పరిష్కరించే దిశగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో కరీంనగర్ టౌన్ ఏసీపీ గోపతి నరేందర్ , టూ టౌన్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్, రిటైర్డ్ అధికారుల అసోసియేషన్ ప్రెసిడెంట్ హరిప్రసాద్ , రాష్ట్ర అధ్యక్షులు రాజమౌళి , ముంతుజా , మల్లయ్య , లింగయ్య ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సమగ్ర శిక్షణ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

## - ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ

**సూర్య, సిరిసిల్ల టౌన్**

సమగ్ర శిక్షణ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు తన వంతు కృషి చేస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద సమగ్ర శిక్ష ఉద్యోగులు 08 రోజుల నుండి వారి సమస్యలను పరిష్కరించా లంటూ చేస్తున్న సమ్మెకు ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరి కృష్ణ సంఘీభావం తెలిపారు.సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు మద్దతుగా ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా దీక్ష శిబిరాన్ని ఉద్దేశించి హరికృష్ణ మాట్లాడుతూ సమగ్ర శిక్షలో కాంట్రాక్టు విధానం లో పని చేస్తున్న ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని ,పేస్కేల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత 15



సంవత్సరాలుగా సుమారుగా 20 వేల మంది ఉద్యోగులు పనిచేస్తున్నప్పటికీ వారిని రెగ్యులరైజ్ చేయకపోవడం,కాంగ్రెస్ మేనిఫెస్టోలో వారిని రెగ్యులర్ చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వారు సమ్మె చేస్తున్నప్పటికీ ఈ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వివరిస్తున్నారని అన్నారు. 15 ఏళ్లుగా తక్కువ వేతనాలకు పనిచేస్తున్నారని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వారికి వేతనం పెంచాలని,జిల్లా స్థాయిలో ఏపీవో సిస్టం అనలిస్టు, టెక్నికల్ పర్సనల్ ఆపరేటర్లు,డిఎంఎంటి మెసెంజర్లు,అదేవిధంగా మండల స్థాయిలో ఎమ్మెల్యే కోఆర్డినేటర్లు డాటా ఎంట్రీ ఆపరేటర్లు, స్కూల్ కాంప్లెక్స్ స్థాయిలో సిఆర్పిలుగా పాఠశాల స్థాయిలో ఎన్నో ప్రభుత్వ యంత్రాంగంలో పనిచేస్తున్న వారందరికీ రెగ్యులరైజ్ చేయాలని, ప్రభుత్వమే ప్రైవేటు వ్యవస్థ లాగా ఉద్యోగుల శ్రమ దోపిడీ చేయడం సిగ్గుచేటని వారికి ఆరోగ్య కార్డులో మహిళలకు ప్రసూతి సెలవులు జీవిత బీమా ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గాంతుల మహేష్, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎలిగేటి రాజశేఖర్,సమగ్ర శిక్ష ఉద్యోగులు ఇప్పపూల దేవయ్య,కత్తి జయలక్ష్మి,రాజు,తుమ్మ దేవేందర్, భవాని,నీరజ,సలీం,నరేందర్,శ్రీనివాస్,రవి,నరేష్, దేవరాజు,చందన్, శ్రీలత,లావణ్య,పద్మ,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా రెస్క్యూ పోటీలలో పాల్గొన్న సింగరేణి రెండు జట్లు

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆల్ ఇండియా రెస్క్యూ కాంపిటీషన్-2024 పోటీలలో సింగరేణి సంస్థ నుండి రెండు జట్లు మంగళవారం పాల్గొన్నాయి. దేశంలోని బొగ్గు గనులు మెటల్ కంపెనీల మధ్య ప్రతి సంవత్సరం జరిగే ఆలిండియా రెస్క్యూ కాంపిటషన్ పోటీలకు సింగరేణి సంస్థ రెండు జట్లను పంపించింది. ఝూర?ండ్ రాష్ట్రంలోని దన్బాద్ పట్టణంలో బిసిసిఎల్ కంపెనీ ఆధ్వర్యం లో సోమవారం నుంచి ఆల్ ఇండియా రెస్క్యూ కి కాంపిటేషన్ పోటీలు ప్రారంభమ య్యాయి. ఈ పోటీలు ఈనెల 20వ తేదీ వరకు నిర్వహిస్తారు. దేశంలోని మెటల్ అండ్ బొగ్గు గనులకు చెందిన 32 జట్లు పాల్గొంటున్నాయి. ఇందులో 5 మహిళా జట్లు కూడా పాల్గొన్నాయి. సింగరేణి సంస్థ జనరల్ మేనేజర్ కాంరెడ్డి. శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో రెస్క్ సూపర్డెంట్ బింగి మాధవరావు, టీం మేనేజర్లు మూర్తి,రాజేందర్ రెడ్డిలు తోపాటు పలువురు పాల్గొన్నారు. సింగరేణి గ్రూప్ 'ఏ' జట్టుకు కెప్టెన్ గా కేకే ఓపెన్ కాస్ట్ హెడ్ ఓవర్ మెన్ గణేష్ రామన్ తో పాటు ఏడుగురు సభ్యులు, గ్రూప్ 'బీ' జట్టుకు అద్రియాల గని సీనియర్ అండర్ మేనేజర్ అనిల్ కుమార్ తో పాటు ఏడుగురు సభ్యులు ఈ పోటీలలో పాల్గొన్నారు. ఈ పోటీలలో ఫస్ట్ ఎయిడ్, బ్రీతింగ్ ఆపరేటర్ టెస్టింగ్, రిలే ఎక్సర్సైజులు, థియరి టెస్ట్, రెస్క్యూ రికవరీ టెస్ట్ లు నిర్వహిస్తారు. వీటికి గాను 1050 మార్కులు ఉంటాయి. ఇందులో ఎక్కువ మార్కులు సాధించిన వారిని విజేతలుగా ప్రకటిస్తారు. ధన్ బాద్ కు చెందిన డీజీఎంఎస్ శ్యామ్ మిశ్రా ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహిస్తున్నారు. రెస్క్యూ కాంపిటీషన్ పోటీలలో పాల్గొంటున్న వారు తమ సత్తాను చాటి విజేతలుగా నిలవాలని సంస్థ సీఅండ్ ఎండీ నునావత్.బలరాం నాయక్,డైరెక్టర్ లు జి.వెంకటేశ్వర్ రెడ్డి,డి. సత్యనారాయణ రావు,జీఎం సేఫ్టీ చింతల శ్రీనివాస్ లు ఆకాంక్షించారు. హిందుస్థాన్ జింక్ లిమిటెడ్ (హెచ్.జ డ్.ఎల్)కి చెందిన మహిళా బృందం మధ్యాహ్నానికి తమ రెస్క్యూ , రికవరీ పనులను పూర్తి చేసింది. సోమవారం ఎమ్ ఓ.ఐ.ఎల్, హెచ్ జి ఎం ఎల్, యు సి ఐ ఎల్ ,హెచ్ సి ఎల్, ఐ ఎం ఎఫ్ ఏ బృందాలు తమ రెస్క్యూ, రికవరీ పనులను పూర్తి చేశాయి. ప్రస్తుతం సింగరేణి టీమ్- 'ఏ', టీమ్-'బీ'లు చాంపియన్‌షిప్ టైటిల్‌పై కన్నేసి పట్టుదలతో పోటీపడుతున్నాయి. ఒక ఛాయాచిత్రం పాల్గొనేవారి సంసిద్ధతను, వృత్తి నైపుణ్యాన్ని సంగ్రహించింది, శ్వాస ఉపకరణాలతో అమర్చబడి, గని రెస్క్యూ , రికవరీ పట్ల వారి నిబద్ధతను సూచిస్తుంది. దేశవ్యాప్తంగా మైనింగ్ నిపుణుల మధ్య స్నేహాన్ని పెంపొందిస్తూ, మైనింగ్ రెస్క్యూ సంసిద్ధతను పెంపొందించడానికి ఈ ఈవెంట్ విలువైన వేదికను అందించడం కొనసాగిస్తుంది.



# బాపురే...ఎంత పెద్ద కొండ చిలువ

## -15 ఫీట్ల పొడవు...15 కిలోలు బరువు

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ క్రాస్ రోడ్డు వద్ద మంగళవారం అతిపెద్ద కొండచిలువను పట్టుకున్నారు. కమాన్ పూర్ క్రాస్ రోడ్ వద్ద కామెర నరసయ్య ఇంటి వద్ద కొండచిలువ ఉండగా, కల్వచర్లకు చెందిన పాములను పట్టే ఫ్రెండ్స్ ఆఫ్ స్నేక్స్ సొసైటీ సభ్యుడు కారంగుల శ్రీనివాస్ కు సమాచారం ఇచ్చారు. దీంతో శ్రీనివాస్ కమాన్ పూర్ క్రాస్ రోడ్డు వద్ద చెట్లలో ఉన్న కొండచిలువను పట్టుకొని సంచిలో వేశాడు. అనంతరం కొండ చిలువను రామగిరి ఖిల్లా ప్రాంతంలో వదిలివేయడం జరుగుతుందని శ్రీనివాస్ తెలిపారు. సుమారు 15 ఫీట్ల పొడవు 15 కిలోల బరువు గల ఈ కొండచిలువను చూసేందుకు ప్రజలు భారీ ఎత్తున జమయ్యారు. ఈ ప్రాంతంలో ఇంత పెద్ద కొండచిలువ కనిపించడం ఇది ప్రథమమని ఈ ప్రాంత వాసులు తెలుపుతున్నారు.

# వేములవాడ రాజన్న భక్తులకు నూతన బస్సులు కేటాయించండి

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య, వేములవాడ**



దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర దేవస్థానానికి సుదూర ప్రాంతం నుంచి పెద్ద సంఖ్యలో రాజన్న దర్శించుకోవడానికి భక్తులు వస్తారు కావున భక్తుల సౌకర్యార్థం నూతనంగా వేములవాడ డిపోకు బస్సులు కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అసెంబ్లీలో బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు.సిరిసిల్ల, కోరుట్ల, జగిత్యాల డిపో నుండి నిత్యం వచ్చే బస్సులతో పాటు అదనంగా నూతనంగా బస్సుల సంఖ్యను పెంచాలని, కోరుట్ల నుండి వేములవాడ పట్టణానికి చివరి బస్సు సమయం,హైదరాబాద్ నుండి వచ్చే బస్సు సమయం కూడా పెంచాలని కోరారు.దీనిపై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందిస్తూ దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ రాజన్నను దర్శించుకోవడానికి పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారని అందుకు అనుగుణంగా బస్సుల సంఖ్యను, శివరాత్రి రద్దీ సమయంలో బస్సుల సంఖ్యను పెంచడం జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే కొండగట్టు, వేములవాడ, ధర్మపురి ఆలయాలను కలుపుతూ బస్సుల ఇంటర్ లింకు ప్రక్రియ చేపడతామని తెలిపారు.

# 21వ అఖిల భారత పశుగణన.

## - పశువుల వివరాలు పూర్తిగా యాప్‌లో నమోదు

## - జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**

ప్రస్తుతం నిర్వహిస్తున్న 21వ అఖిల భారత పశుగణనలో పశువుల వివరాలు పూర్తిగా ప్రభుత్వం సూచించిన యాప్ లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జగిత్యాల జిల్లా పశువైద్య, పశుసంవర్ధక శాఖ అధికారులతో, వెటర్నరీ డాక్టర్లతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ చేపడుతున్న ప్రతి అంశాన్ని కూలంకషంగా సమీక్ష నిర్వహించి, సాధిస్తున్న పురోగతి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు వివరిస్తూ ప్రస్తుతం 21వ అఖిల భారత పశుగణన లో సిబ్బంది అందరూ వారికి కేటాయించిన గ్రామాల్లో గడపగడపను సందర్శించి రైతుల వివరాలు, పశువుల వివరాలు సంపూర్తిగా యాప్ లో నమోదు చేయడం జరుగుతుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమం నవంబర్ నుండి ఫిబ్రవరి 2025 వరకు కొనసాగుతుంది. గత మూడు నెలలుగా జరిగిన పశువుల్లో గాలికుంటు టీకాలు, గొర్రెలు పి పి ఆర్ టీకాలు, పందుల్లో క్లాసికల్ స్వైన్ ఫీవర్ టీకాలు ల గురించి అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశువైద్య, పశుసంవర్ధక అధికారి డాక్టర్ మనోహర్, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ బోనగిరి నరేష్, వెటర్నరీ డాక్టర్ లు పాల్గొన్నారు.



# రేవంత్ రెడ్డి అరాచకాల నుండి లగాచర్ల రైతన్నలను కాపాడాలి

## - బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు

**సూర్య-కోరుట్ల**



తెలంగాణ రాష్ట్రంలో రైతన్నల పై జరుగుతున్న అరాచకాలను, అణిచివేతల నుంచి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అరాచకాల నుంచి లగచర్ల రైతన్న లను కాపాడాలని కోరుతూ జగిత్యాల జిల్లా బి.ఆర్.ఎస్ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అన్నారు. మంగళవారం కోరుట్ల పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి జిల్లా నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం టిఆర్ఎస్ నాయకులతో కలిసి విద్యాసాగర్ రావు మాట్లా డుతూ భారత రాజ్యాంగంపై ప్రమాణం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అడుగ డుగునా రాజ్యాంగాన్ని కాలరాస్తోంది, అన్నింటి కంటే ముఖ్యంగా దళిత గిరిజనులు ఈ రాజ్యాం గ వ్యతిరేక చర్యల వల్ల తీవ్రంగా అణిచివేతకు గురవుతున్నారు. పేద దళిత గిరిజన రైతులు తరతరాలుగా సాగు చేసుకుంటున్న భూములను బలవంతంగా లాక్కొని వారిని రోడ్డున పడేసే కుట్ర చేస్తోంది అన్నారు. ఈ కాంగ్రెస్ సర్కార్ రాజ్యాంగ వ్యతిరేకంగా అడుగడుగునా వ్యవహ రిస్తున్న ఈ ప్రభుత్వానికి బుద్ధి రావాలని, మీరు బుద్ధి చెప్పాలని కోరుకుంటూన్నా మనీ అన్నారు. స్వయంగా ముఖ్యమంత్రి నియోజకవర్గం కొడం గల్‌లోని లగచర్లలో పేద రైతన్నల భూములను బలవంతంగా లాక్కునేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని, ఓసారి ఫార్మా విలేజ్ అని, మరో సారి ఇండస్ట్రియల్ కారిడార్ అని, మాయమా టలు చెప్తూ ఏదోలాగా రైతన్నల భూములను లాక్కొని ఆదానికి,తన అల్లుడికి అప్పజెప్పాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నా రని అన్నారు.తమ భూములను ఇవ్వమని తమ జీవనాధారాన్ని లాక్కోవద్దని ప్రభుత్వానికి పది నెలలుగా విజ్ఞప్తి చేసిన పట్టించుకోకుండా, నిరంకుశంగా, పాషవికంగా పేద రైతన్నల పైన మీ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఆరాచకాలను మీ దృష్టికి తీసుకువస్తున్నామన్నారు. కొడంగల్ నియోజకవర్గం తన జాగీరుగా భావిస్తూ తన సోదరులతో పేద బడుగు బలహీన దళిత గిరి జన రైతుల పైన చేస్తున్న అరాచకాలను, అణిచి వేతను, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుల ఆదేశాల మేరకు పోలీసులు చేసిన థర్డ్ డిగ్రీ టార్చర్‌ను మీ దృష్టికి తెస్తున్నాము అలాగే అక్రమ కేసులు పెట్టి అన్యాయంగా రైతన్నలను జైలులో పెట్టి, రైతన్న చేతులకు బేడీలు వేసిన రాజ్యాంగ వ్యతిరేక చర్యలను, పోలీసుల అణిచివేతను వేధిం పుల నుండి వారిని కాపాడాలని మీకు విజ్ఞప్తి చేస్తున్నాము అని అన్నారు.లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతు లకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, అమానవీయ, అణిచివేత విధానాలకు నిరసనగా రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని, రైతన్నల కుటుంబాలను వేధించడం హింసించ డం ఆపివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి సద్బుద్ధిని ప్రసాదిం చాలని, ప్రభుత్వానికి జ్ఞానోదయం కలిగించాలని రాజ్యాంగ నిర్మాత అయిన మీకు విజ్ఞప్తి చేస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం జిల్లా మాజీఅధ్యక్షు దారిశెట్టి రాజేష్, రైతుబంధు జిల్లా మాజీ అధ్యక్షుడు చీటీ వెంకట్రావు,మారు సాయి రెడ్డి,నాయకులు చంద్రశేఖర రావు, జగన్ రావు, ఫా ఈమ్, అతి క్, రహీం పాషా, భూపెల్లి నగేష్, పొట్ట సురేందర్, అంజయ్య పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

## - రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనుముల పోచయ్య

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



మోడల్ స్కూళ్లలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ప్రోగ్రెసివ్ మోడల్ స్కూల్స్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనుముల పోచయ్య కోరారు.కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మల్యా ల ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు మోడల్ స్కూల్ల పాఠశాలల సమస్యలు పరిష్కరించాలని ప్రోగ్రెసివ్ మోడల్ స్కూల్స్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర పిలుపుమేరకు మధ్యాహ్న భోజన సమయం లో నల్ల బ్యాడ్జీలు ధరించి ప్లేకార్డ్స్ తో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ప్రోగ్రెసివ్ మోడ ల్ స్కూల్స్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనుముల పోచయ్య మాట్లాడుతూ గత 11 సంవత్సరాలుగా మోడల్ స్కూల్ల ఉపాధ్యా యుల సమస్యల సాధనకై పోరాడుతున్నామ న్నారు. మోడల్ స్కూల్లలో చదువుతున్న విద్యారు ్ధలకు కార్పొరేట్ స్థాయిలో ఉపాధ్యాయుల విద్యను అందిస్తున్నారన్నారు. మోడల్ స్కూళ్ళ పాఠశాల విద్య డైరెక్టరేట్ లో విలీనం చేసి మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దు కింద వేతనాలు అందించాలని.మెమో ప్రకారం నోషనల్ సర్వీస్, నోషనల్ ఇంక్రిమెంట్ వర్తింప జేయాలని, ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు, కారుణ్య నియామకాలు కల్పించాలన్నారు. ప్రమోషన్లతో పాటు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, 010 పద్దు కింద వేతనాలు చెల్లించాలని, ఓకే నోటిఫికేషన్ కింద ఎన్నిక కాబడి తగిన మెరిట్ అర్హత ఉన్నప్పటికీ అడ్విస్టేటివ్ కారణాలవల్ల దశలవారీగా నియామకాలు చేపట్టడం వల్ల జరిగిన నష్టాన్ని నోచనల్ సర్వీస్ కల్పించుట ద్వారా న్యాయం చేయాలన్నారు. చనిపోయిన ఉపాధ్యాయ కుటుంబాలకు కారుణ్య నియామ కాలు చేపట్టాలని అదేవిధంగా వెంటనే ప్రమోషన్ కల్పించాలని కోరారు. దశాబ్ద కాలంగా పరి ష్కారం కానందున నేడు ప్రజా పాలనలో పరిష్కారం కోసం మోడల్ స్కూల్ ఉపాధ్యాయు లు ఎదురుచూస్తున్నారన్నారు. ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి సానుకూల పరిష్కారం లభించే వరకు పి ఎం టి ఏ టీఎస్ సంఘం ప్రకటించిన నిరసన కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా కొనసాగు తాయని తెలిపారు. ప్రభుత్వం స్పందించి మోడల్ స్కూల్ లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు.ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు ఆకుల రమేష్,ప్రిన్సిపాల్ సత్యనారాయణ, రాజ్యలక్ష్మి, శ్రీధర్ బాబు, సంధ్య శ్రీనివాస్, భాగ్యలక్ష్మి, స్నేహలత, అనిల్, రాధా కృష్ణ, సంధ్య, విజయ్, అనిత, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చి నిరసన

**సూర్య సారంగాపూర్**



లగచర్ల బాధితులను వెంటనే విడుదల చేయా లని కోరుతూ బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు సారంగాపూర్ మండల బిఆర్ఎస్ నాయకులు మంగళవారం మండల కేంద్రంలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా లగచర్ల రైతులపై రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా కేసులు నమోదు చేసి జైలులో బంధించారని బేషరతుగా లగచర్ల బాధితులను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకుంటే రాబోయే రోజుల్లో లగచర్ల బాధితుల పక్షాన పోరాటం ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు రాజు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తెలంగాణ ఉద్యమకారులు సాంబారి గంగాధర్, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గంగారెడ్డి, సాగి సత్యం రావు, అరవింద్, మరి పెల్లి శేఖర్ పాల్గొన్నారు.

# 200 సంవత్సరాల క్యాలెండర్‌ను ఆవిష్కరించిన జిల్లా విద్యాధికారి రాము

**సూర్య జగిత్యాల అర్బన్**



మల్యాల మండలం రామన్నపేట జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్ అసిస్టెంట్ అందె నారా యణ తయారుచేసిన 200 సం వత్సరాల క్యాలెండర్‌ను జిల్లా విద్యా ధికారి కే రాము మంగళవారం ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా నారా యణ మాట్లాడుతూ ఈ క్యాలెండర్ 1900 సంవత్సరం మార్చి నుండి 2099 సంవత్సరం ఫిబ్రవరి వరకు 200 సంవత్సరాలు క్యాలెండర్‌గా ఉపయోగపడుతుంది. ఈ క్యాలెండర్ ద్వారా ఆలోచన శక్తి లాజికల్ థింకిం గ్‌ను అభివృద్ధి చేయవచ్చని క్యాలెండర్ ద్వారా గత సంవత్సరాలు ఒకే మా దిరిగా వచ్చిన సంవత్సరాలు నెలలు భవిష్యత్తులో వచ్చే సంవత్సరాలు నెల లు తెలుసుకునే అవకాశం ఉంది. కంప్యూటర్ కంటే వేగంగా దీని ద్వారా కాల్కులేషన్స్ తెలుసుకునే అవకాశం ఉంటుంది. ఇది జ్యోతిష్కులకు కూడా ఉపయోగపడుతుంది దీని ద్వారా గణితంలో అవగాహన శక్తి పెంపొందించ వచ్చని వారన్నారు. ఈ క్యాలెండర్ తయారుచేసిన నారాయణను జిల్లా విద్యాధికారి రాము అభినందించారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియుటిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినిపెల్లి ఆనంద్ రావు, యల్ల అమర్నాథ్ రెడ్డి పాల్గొన్నారు.

# ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

## - జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

**సూర్య, రాయికల్**



ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ సంబంధిత అధికారులకు సూదించారు.రాయికల్ పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రాయికల్ పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి, ఈ సందర్భంగా ఓ.పి. సేవలు, ఆన్ లైన్ రిజిస్టర్లను జిల్లా కలెక్టర్ పరి శీలించారు. ఆసుపత్రిలో ప్రసూతి సేవలను, వైద్య సేవలను మెరుగు పరచాలని,డాక్టర్లు సమయ పాలన పాటించాలని కలెక్టర్ ఆదేశించారు. రోజుకు ఎన్ని ఓ.పి.లను చూస్తున్నారు,ఎంతమంది డెలివరీలు అయ్యారని, ప్రభుత్వ ఆసుపత్రిలో నార్మల్ డెలివరీలను పెంచుటకు గర్భిణులను ప్రోత్స హించాలని డాక్టర్లకు సూచించారు. ఆసుపత్రిలో పేషెంట్లకు నాణ్యమైన ఆహారాన్ని, త్రాగునీరు అందించాలని వెంటనే పేషెంట్లకు అందించుటకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఆసుపత్రిలో శుభ్రమైన త్రాగు నీరు సరఫరా చేసే విధంగా వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని అధికారు లను ఆదేశించారు. పేషెంట్ లను కలిసి వారి ఆరోగ్య వివరాలు, హాస్పిట ల్ సిబ్బంది వ్యవహరించే తీరును అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆసు పత్రి భవనానికి కలర్స్ మరియు మరమ్మత్తులు చేయించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ ఎంఏ ఖయ్యూం, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ హాస్పిటల్ సూపరిండెంటెండ్ శశి కాంత్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ గండ రమాదేవి, సంబంధిత అధికా రులు పాల్గొన్నారు.

# వైభోపేతంగా అయ్యప్ప స్వామి పడి పూజ పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు

**సూర్య కోరుట్ల రూరల్**



మండలంలోని జోగిని పెల్లి గ్రామంలో నియో జకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్య క్షుడు ఎలేటి మహి పాల్ రెడ్డి, స్వగృహంలో ఈరోజు అయ్యప్ప స్వామి మహా పడిపూజ పురస్కరించుకొని తన స్వగృహంలో భజనలు భజనలు అయ్యప్పసంకీర్తనలతో మారుమోగాయి. అయ్యప్ప స్వాములు అత్యంత వైభవో పేతంగా పడి పూజను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, సతీ సమేతంగా పాల్గొని అయ్యప్ప స్వామికి పూజలు నిర్వహిం చారు. జువ్వాడి కృష్ణారావుతో కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరుమాళ్ళ సత్యనారా యణ, తిరుమల గంగాధర్, ఎడ్ల రమేష్, జనార్ధన్ పాల్గొన్నారు.

# అన్నదాతకు అందుబాటులో న్యాయం

## - సీనియర్ సివిల్ జడ్జి రాధిక జైస్వాల్

**సూర్య కోనరావుపేట**




దుక్కిదున్ని సాగుచేసి ఫలసాయం పొందే వరకూ ప్రతిదశ లోనూ అన్నదా తకు చట్టపరంగా సాయమందించటం అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్‌ల ప్రధాన ధ్యేయ మని జిల్లా సీనియర్ సివిల్ జడ్జి రాధిక జైస్వాల్ అన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి కమ్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ ఎన్. ప్రేమలత ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీని యర్ సివిల్ జడ్జి రాధిక జైస్వాల్ ఆధ్వర్యంలో మంగళవారం కోనరావు పేట రైతు వేదికలో అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్ న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ఉచిత న్యాయ సహాయం, లోక్ అదాలత్‌లు, రైతులకు ఆర్గానిక్ వ్యవసాయం గురించి వివరించారు. రైతాంగానికి వ్యవసాయ చట్టాలు, రైతు సంక్షేమ పథకాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. అనంతరం మల్కపేటలోని ఆర్గానిక్ వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి సందీప్, ప్రభుత్వ న్యాయవాదులు కళ్యాణ్ చక్రవర్తి, ఆడెపు వేణు, లోక్ అదాలత్ సభ్యులు, మల్లేష్ యాదవ్ డిప్యూటీ చీఫ్ లీగల్ ఏడు కౌన్సిల్, కుంట శ్రీనివాస్, కీసరి శ్రీనివాస్ రైతులు పాల్గొన్నారు.

# డి.ఎల్.పి.ఓ విచారణలో బయటపడ్డ గడ్డివానిపల్లి కార్యదర్శి కుంభకోణం

## - కళ్ళు మూసుకొని సంతకాలు పెట్టిన గ్రామ స్పెషల్ ఆఫీసర్
## - జిల్లాలో సంచలనం సృష్టించిన గడ్డివానిపల్లి కార్యదర్శి కుంభకోణం

**సూర్య, ఇల్లందకుంట**




గ్రామస్థాయిలో అన్ని ప్రభుత్వ శాఖలను సమన్వయపరిచి సమగ్ర సమాచారం సేకరించి ప్రజా ప్రతినిధులకు నివేదిక అందించడానికి ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండాలనే ఉద్దేశంతో కార్యదర్శుల నియామకం చేపట్టారు. అయితే వీరు వారి బాధ్యతలను మరచి ప్రజల సొమ్మును తమ సొంత సొమ్ములా భావించి ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేస్తూ కుంభకోణాలకు తెరలేపుతున్నారు. అలాంటి ఉదంతం ఇటీవల కాలంలో బయటపడింది. గ్రామ పంచాయతీ కార్యదర్శి అక్రమాలు ఎట్టకేలకు బయటపడ్డాయి ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి ఇష్ట రాజ్యంగా గ్రామ పంచాయితీకి చెందిన డబ్బులను దిగ మింగిన గ్రామపంచాయతీ కార్యదర్శి అవినీతి ఉదంతం ఇది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఇల్లందకుంట మండలంలోని గడ్డివానిపల్లె కార్యదర్శిగా పనిచేసిన సంధ్యారాణి సుమారు రూ 2,24,000 అక్రమంగా దిగమింగారని డివిజనల్ పంచాయతీ అధికారి (డి.ఎల్.పి.ఓ ) శ్రీనివాస్ విచారణలో తేలింది. గడ్డివానిపల్లి గ్రామ పంచాయతీలో భారీ ఎత్తున నిధులు దుర్వినియోగం జరిగాయి అంటూ పత్రికలలో వార్తలు రావడంతో జిల్లా కలెక్టర్ విచారణకు ఆదేశించి, విచారణ అధికారిగా హుజురాబాద్ డివిజనల్ పంచాయతీ అధికారి ( డి.ఎల్.పి.ఓ ) శ్రీనివాస్‌ను నియమించింది. ఈ మేరకు విచారణ అధికారి అయిన శ్రీనివాస్ గడ్డివానిపల్లెకు వచ్చి అప్పటి గ్రామ కార్యదర్శి ( ప్రస్తుతం జమ్మికుంట మండలంలోని పాపయ్యపల్లి కార్యదర్శిగా పనిచేస్తున్న కార్యదర్శి) అవినీతి ఉదంతం గురించి విచారణ జరిపారు. ఆయన విచారణలో విస్తు పోయే నిజాలు బయటపడ్డాయి. ఆయన విచారణలో రూ 3000 తన భర్త పేరు మీద ఇవ్వడం అక్రమమని డి.ఎల్.పి.ఓ తేల్చారు. రూ 3,220 తెలంగాణ క్రీడా ప్రాంగణం పెయింటింగ్ పేరిట బిల్లులు రాసి అక్రమంగా చెక్కు జారీ చేశారని డి.ఎల్.పి.ఓ తెల్చారు. రూ 2,500 ఈజీఎస్ ట్రంకు బాక్స్ కొనుగోలులో బిల్స్ లేకుండా అక్రమంగా కార్యదర్శి తన భర్తకు చెక్కు ఇచ్చారని విచారణలో తేలింది. రూ 7,760 కార్యాలయ సంబంధిత ఖర్చుల కోసం స్టాక్ రిజిస్టర్ లో నమోదు చేయకుండా కార్యదర్శి తన భర్త పేరును అక్రమంగా జారీ చేశారని తేలింది. రూ 14 వేలు కార్యాలయ ఖర్చులను కార్యదర్శి స్టాక్ రిజిస్టర్ లో నమోదు చేయకపోవడం అవినీతికి నిదర్శనమని డి.ఎల్.పి.ఓ పేర్కొన్నారు. రూ11,870 డిజిల్ కొనుగోలు పేరిట లాగ్ బుక్ ను మైంటైన్ చేయకుండా కార్యదర్శి తన భర్త పేరున చెక్కు జారి చేశారని తేలింది. రూ 6,150 కరెంటు సామాను కొనుగోలు పేరిట రిజిస్టర్లో నమోదు చేయకుండా అక్రమాలకు పాల్పడ్డారని, రూ 10,570 కార్యాలయ ఖర్చు పేరిట స్టాక్ రిజిస్టర్ లో నమోదు చేయకుండా కార్యదర్శి తన భర్త పేరిట చెక్కు ఇచ్చి నిబంధనలను కాల రాశారని తేలింది. రూ 5,620 బ్లీచింగ్ పౌడర్ శానిటేషన్ పేరిట స్టాక్ రిజిస్టర్ లో నమోదు చేయకుండా కుంభకోణానికి పాల్పడ్డారని తేలింది. రూ 11,690 కార్యాలయ ఖర్చుల పేరిట లాగ్ బుక్స్ రాయకుండా కార్యదర్శి అవినీతికి పాల్పడ్డారని, రూ 29,620 కార్యాలయ ఖర్చు పేరిట లాగ్ బుక్స్‌లో రాయకుండా ఫర్మ్ పేరిట ఇవ్వకుండా తన భర్త పేరిట ఇచ్చి నిబంధనలకు కాల రాశారని తేలింది. రూ 6,800 ఎలక్ట్రికల్ గూడ్స్ పేరిట కరెంటు పోల్ వారిగా రిజిస్టర్లో రాయకుండా అక్రమాలకు పాల్పడ్డారని తేలింది. రూ 81,389 గ్రామ పంచాయతీ మిగులు పనిని చేశానని పంచాయతీ కార్యదర్శి పేరు మీద పాత ఆర్డరు ఉందని దీన్ని కూడా ఆమె తన భర్త పేరిట చెక్కు జారి చేశారని తేలింది. రూ 10,270 మంచినీటి సరఫరా పేరిట స్టాక్ రిజిస్టర్‌లో నమోదు చేయకుండా నిబంధనలను ఉల్లంఘించి ఫర్మ్ పెరిట కాకుండా అక్రమంగా నగదును డ్రా చేసుకొని కుంభకోణానికి పాల్పడ్డారని తేలింది. రూ 12,700 మంచినీటి సరఫరా పేరిట మరో బిల్లును కూడా అక్రమంగా డ్రా చేసుకున్నారని తేలింది. ఇలా సుమారు రూ 2,24,159 పంచాయితీ చట్టాన్ని ఉల్లంఘించి అప్పటి గడ్డివానిపల్లి గ్రామ కార్యదర్శి సంధ్యారాణి అక్రమానికి పాల్పడ్డారని డి.ఎల్.పి.ఓ శ్రీనివాస్ ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు. ఈమెకు తోడు అప్పటి గడ్డివానిపల్లి స్పెషల్ ఆఫీసర్ అయిన మండల ఎంపీఓ వెంకటేశ్వర్లు కూడా ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించడంలో ఈమెకు సహకరించినందుకు వారిద్దరికీ కూడా షోకాజు నోటీసును జారీ చేశామని, వారి మీద కూడా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. ఈ అవినీతి బయట పడటంతో కార్యదర్శులలో వణుకు మొదలైంది పలువురు కార్యదర్శులు, ఎంపీఓల మీద వేటుపడే అవకాశాలు ఉన్నాయని తేలింది. జిల్లా కలెక్టర్ మండల వారిగా అందరి కార్యదర్శుల పనితీరు మీద సమగ్ర విచారణ జరిపించి అక్రమాలకు పాల్పడుతున్న కార్యదర్శుల పైన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుని ప్రజల సొమ్ము ఇలా అక్రమాలకు గురికాకుండా చూడాలని ప్రజలు వేడుకుంటున్నారు.

## ప్రొఫెసర్ సుకూర్‌కి ఘన సన్మానం

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్లోని కరీంనగర్లోని సవరం స్ట్రీట్‌లో గల ప్రొఫెసర్ SA షుకుర్ నివాసంలో ఆయనను కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్, ఇతర నగర ప్రముఖులు ఘనంగా సన్మానించడం జరిగింది. ప్రొఫెసర్ సుకుర్ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ఏర్పాటుకై జరిగిన సింహ గర్జన కార్యక్రమం హైదరాబాదులో జమాతే ఇస్లామి హింద్ నగు జరిగినటువంటి కార్యక్రమానికి అధ్యక్షత వహించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు విషయాన్ని సమైక్యవాదులకు తెలియజేసేలా చేసిన పోరాటాన్ని పురస్కరించుకొని నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జరిగిన గ్రూప్-2 పోటీ పరీక్షలలో ఇస్లామి హింద్ నిర్వహించిన సభకు ఎవరు అధ్యక్షత వహించారు అని ఒక ప్రశ్నకు ప్రశ్నకు జవాబు నిమిత్తం కరీంనగర్ పట్టణానికి చెందిన ప్రొఫెసర్ సుకుర్ పేరు రావడం సంతోషంగా భావించి నేడు కరీంనగర్‌లోని వారి స్వగృహంలో వారికి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ తో పాటు సిటీ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిటీ మైనారిటీ సెల్ అధ్యక్షులు అహమ్మద్ అలీ, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు హ్యాపీ బద్దీన్, ప్రధాన కార్యదర్శి సిరాజ్ హుస్సేన్, స్థానిక కార్పొరేటర్ సరిల్ల ప్రసాద్, బొమ్మకల్ బొమ్మకల్ తాజా మాజీ ఎంపీటీసీ మహమ్మద్ పాషా, మాజీ యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు అబ్దుల్ రెహమాన్, ఇమ్రాన్, ఆమెన్ వసీం, శానవాస్, కాంగ్రెస్ నాయకులు, మొహమ్మద్ మాజిద్ అలీ, అర్షదలి మహమూద్ పాల్గొన్నారు.

## రైతులు వ్యవసాయ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**సూర్య కోనరావుపేట**




రైతులు వ్యవసాయ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సీనియర్ సివిల్ జడ్జి రాధిక జైస్వాల్ అన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ప్రేమలత ఆదేశాల మేరకు మంగళవారం కోనరావుపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులకు, వ్యవసాయశాఖ అధికారులతో న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు వ్యవసాయ చట్టాలపై అవగాహన కల్పించి రైతు సంక్షేమ పథకాలపై వివరించారు. రైతులు కొనుగోలు చేసిన విత్తనాలు, ఎరువులు,వ్యవసాయ పరికరాలకు తప్పనిసరిగా రసీదులు తీసుకోవాలన్నారు. వాటి వల్ల వేసిన పంటకు నష్టం జరిగితే సంబంధిత సంస్థ, దుకాణదారులపై చట్ట పరంగా చర్యలు తీసుకోవడానికి, నష్టపరిహారం పొందడానికి వీలుంటుందన్నారు. రైతుకు నష్టం జరిగినప్పుడు జిల్లా వినియోగదారుల ఫోరంను ఆశ్రయిస్తే నష్టపరిహారం పొందే అవకాశం ఉంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సందీప్, ఎస్సై ప్రశాంత్ రెడ్డి,ప్రభుత్వ న్యాయవాదులు కళ్యాణ్ చక్రవర్తి, ఆడెపు వేణు, లోక్ అదాలత్ సభ్యులు కీసరి శ్రీనివాస్, కుంట శ్రీనివాస్, సుంటి సుజీవన్,మల్లేష్ యాదవ్, ఏఈఓ లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాల్లో వందశాతంఉత్తీర్ణత సాధించాలి
### - జిల్లా విద్యాధికారి.కె రాము

**సూర్య- కోరుట్ల**



పదవ తరగతి ఫలితాలలో విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించాలని జిల్లా విద్యాధికారి కె రాము అన్నారు. మంగళవారం పట్టణంలోని కాలువ గడ్డ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ స్థాయి మీటింగ్ సమావేశానికి జిల్లా విద్యాధికారికె రాము హాజరయ్యారు. ఇట్టి సమావేశంలో మండల విద్యాధికారి గంగుల నరేశంమాట్లాడుతూ ప్రాథమిక స్థాయి విద్యా బలపడాలంటే ఉపాధ్యాయులు పిల్లల స్థాయిని గుర్తించి తగువిధంగా విద్యాబోధన జరిగే విధంగా ప్రతి ఉపాధ్యాయుడు కృషిచేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. యు పి లెవెల్ లో ఆంగ్ల ఉపాధ్యాయుల ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రతి విద్యార్థికి తప్పనిసరిగా ఆంగ్లంలో మాట్లాడే విధంగా బోధన చేస్తూ, అదే విధంగా 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధ వహించి పదవ తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించే దిశగా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. ఇట్టి సమావేశంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అడ్డగట్ల శ్రీనివాస్, మార్గం రాజేంద్రప్రసాద్, సెక్టోరియల్ ఆఫీసర్ రాజేశం సార్, రిసోర్స్ పర్సన్స్‌గా పాటిల్ ధరమ్ దీప్, శివప్రసాద్, మహేష్, దామోదర్, రణధీర్, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న చొప్పదండి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వోడ్నాల యజ్ఞేష్

**సూర్య గంగాధర**



చొప్పదండి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వడ్నాల యగ్నేష్ మానవత్వం చాటుకున్నారు. గంగాధర మండలం ఉప్పర మల్యాల గ్రామానికి చెందిన పిల్లి గౌరవ్వ కుటుంబ పరిస్థితిని చూసి చలించి పోయారు.వారి కుటుంబానికి 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దోమకొండ మహేష్, కనకట్ల దేవయ్య, పిల్లి మహేష్, కనకట్ల శ్రీనివాస్, పిల్లి భూమయ్య,పల్లె ఆంజనేయులు, సురకాని శ్రీనివాస్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కముటం శ్రీనివాస్, రోండ్ల అనిల్ రెడ్డి బొల్లాడి అనంతరెడ్డి, కనకట్ల లక్ష్మయ్య పాల్గొన్నారు.

## ఓసీపీ-2 లో ఓబీ కాంటాక్ట్ కార్మికుల సమ్మె

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-ఏరియా ఓసీపీ-2 ప్రాజెక్ట్‌లో మంగళవారం సీ-5 ఇంజనీరింగ్ ప్రయివేట్ ఓబీ కంపెనీలో కాంట్రాక్ట్ కార్మికులు సమ్మె నిర్వహించారు. ఇందులో పని చేసే సుమారు పదిహేను వందల మంది డ్రైవర్లు, సూపర్వైజర్‌లు, షావల్ ఆపరేటర్లు,డోజర్ ఆపరేటర్లు, మెకానిక్ లు, హెల్పర్లు కు గత ఐదు నెలలుగా కార్మికులకు ప్రావిడెంట్ ఫండ్ (పీఎఫ్), నెల జీతాలు ఇవ్వకుండా యాజమాన్యం ఇబ్బందులకు గురి చేస్తుందని ఆరోపిస్తూ సమ్మెకు దిగారు. గత రెండు రోజులుగా కార్మికులు సమ్మె చేస్తున్నారు. దీనితో ఓబీ పనులు నిలిచి పోయాయి.

## రాష్ట్ర స్థాయి పోటీలకు సైనిక్ స్కూల్ విద్యార్థులు ఎంపిక

**సూర్య,చొప్పదండి**




కరీంనగర్‌లో జరిగిన చీఫ్ మినిస్టర్ కప్ జిల్లా స్థాయి పోటీలలో చొప్పదండి మండల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక పాఠశాల రుక్మాపూర్‌కు చెందిన సిద్ధార్థ, సురేష్, చంద్రశేఖర్, రాము ఇంటర్మీడియట్ మొదటి సంసత్సరం విద్యార్థులు రేజ్లింగ్‌లో,నరేష్, రోహిత్, రవిచంద్రలు బాక్సింగ్‌లో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.ఎంపికైన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ కర్నల్ కేసీ రావు, ప్రిన్సిపల్ జి కాళహస్తి, శ్రీనివాస్ ఎస్ వీపీ,ప్రమోద్ రాజు జెవీపీ, ఇనాక్ బాలసుందర్రావు పీడీ, విక్రమ్ పిఈటీ, సిబ్బంది అభినందించారు.

## మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారతకై అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతూ మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పెద్దపల్లి 23వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ తాడూరి పుష్పకళా శ్రీమాన్ అన్నారు మంగళవారం పెద్దపల్లి ఎమ్మార్వో సమక్షంలో కళ్యాణ లక్ష్మి చెక్కును లబ్ధిదారులైన లక్ష్మికి అందించారు స్వశక్తి మహిళా సంఘాలకు ప్రభుత్వ రంగ బ్యాంకుల తోడ్పడు తో వడ్డీ లేని రుణాలు అందిస్తుందని తెలిపారు 12 రకాల వ్యాపారాలను ప్రభుత్వం గుర్తించి మహిళా సంఘాలకు అప్పజెప్పాలని ఆలోచనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే విజయ రమణారావు ఉన్నట్లు తెలిపారు మహిళల సాధికారత విషయంలో ప్రభుత్వం వెనుకడుగు వేసే అవకాశం లేదని ఆశాభావం వ్యక్తపరిచారు.

### లగచర్ల రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వం తీరును నిరసిస్తూ

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు లగుచర్ల రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వం తీరును నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనబాట పట్టాయి. కరీంనగర్ నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చల్ల హరిశంకర్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జివి రామక్రిష్ణ రావు ముఖ్యఅతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం లగుచర్ల రైతుల పై కేసులు ఎత్తివేసి వెంటనే విడుదల చేయాలంటూ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. భారత రాజ్యాంగం పై ప్రమాణం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అడుగడుగునా రాజ్యాంగాన్ని కాలరాస్తోందన్నారు. జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు జివి.రామకృష్ణ రావు మాట్లా డుతూ దళిత గిరిజనులు రాజ్యాంగ వ్యతిరేక చర్యల వల్ల తీవ్రంగా అణిచివేతకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేద దళిత గిరిజన రైతులు తరతరాలుగా సాగు చేసుకుంటున్న భూములను బలవంతంగా లాక్కొని వారిని రోడ్డున పడేసే కుట్ర చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. ముఖ్యమంత్రి నియోజకవర్గం కొడంగల్ లోని అగచర్లలో పేద రైతన్నల భూములను బలవంతంగా లాక్కునేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని ఆరోపించారు. ఓసారి ఫార్మా విలేజ్ అని, మరోసారి ఇండస్ట్రియల్ కారిడార్ అని, మాయమాటలతో రైతన్నల భూములను లాక్కొని అదానికి, తన అల్లుడికి అప్పచెప్పేందుకు కుట్రలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ భూములను ఇవ్వమని తమ జీవనాధారాన్ని లాక్కోవద్దని ప్రభుత్వానికి పది నెలలుగా విజ్ఞప్తి చేసినపట్టించుకోకుండా... నిరంకుశంగా, పాసవికంగా పేద రైతన్నల పైన కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను మీ దృష్టికి తీసుకువస్తున్నాము. కొడంగల్ నియోజకవర్గం తన జాగీరుగా భావిస్తూ.. తన సోదరులతో పేద బడుగు బలహీన దళిత గిరిజన రైతుల పైన చేస్తున్న అరాచకాలను, అణచివేతను, ముఖ్యమంత్రి రేమంత్ రెడ్డి సోదరుల ఆదేశాల మేరకు పోలీసులు చేసిన థర్డ్ డిగ్రీ టార్చర్ ను మీ దృష్టికి తీసుకు వస్తున్నాం అక్రమ కేసులు పెట్టి అన్యాయంగా రైతన్నలను జైలులో పెట్టి, రైతన్న చేతులకు బేడీలు వేసిన రాజ్యాంగ వ్యతిరేక చర్యలను, పోలీసుల అణిచివేతను వేధింపుల నుండి వారిని కాపాడాలని మీకు నిర్ణప్తి చేస్తున్నాము. అగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, అమానవీయ. అణిచివేత విధానాలకు నిరసనగా... రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని, రైతన్నల కుటుంబాలను వేధించడం హింసించడం ఆపివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి సద్బుద్ధిని ప్రసాదించాలని, ప్రభుత్వానికి జ్ఞానోదయం కలిగించాలని రాజ్యాంగ నిర్మాత అయిన మీకు విజ్ఞప్తి చేస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ , బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు బండారి వేణు ,కంసాల శ్రీనివాస్ ,గందె మాధవి, మహేష్ ,జంగిలి సాగర్, దిండిగాల మహేష్ ,కరీంనగర్ రూరల్ మండల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల శ్యాంసుందర్ రెడ్డి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్,నగర బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు దీకొండ కుల్దీప్ వర్మ, నగర బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు షౌకత్, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ యూత్ కార్యదర్శి గంగాధర చందు, బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ డివిజన్ ఇన్చార్జులు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# రామగుండం బల్దియాలో అక్రమ నిర్మాణాలు

**-సహకరిస్తున్న టౌన్ ప్లానింగ్ విభాగం ఏసిపి -పేదవాడికి ఒక న్యాయం.. డబ్బున్న వాడికి ఒక న్యాయమా...**

**-ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపురి సూర్య**

**2 సూర్య-గోదావరిఖని:**

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై కొరడా ఝులిపించాల్సిన టౌన్ ప్లానింగ్ విభాగం అసిస్టెంట్ సిటీ ప్లానర్(ఏసిపి) అక్రమ నిర్మాణాలపై ఎన్ని ఫిర్యాదులు చేసిన స్పందించడం లేదని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపురి సూర్య ఆరోపించారు. ఈ మేరకు మంగళవారం స్థానిక భాస్కర్ రావు భవన్ లో జరిగిన అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సూర్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కాశిపల్లి లో నిబంధనలకు విరుద్ధంగా హెూటల్ శ్రీమయి లగ్జరీ వారు వెనుక భాగంలో ఏటువంటి అనుమతులు లేకుండా కొత్తగా నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అసలు ఇక్కడ హెూటల్ మొదలుపెట్టినప్పుడే ఇది నిబంధనలకు విరుద్ధంగా ఉందని, అనుమతులు ఇవ్వడం కుదరదని అప్పుడున్న అధికారి చెప్పడంతో అతనికున్న రాజకీయ బలంతో సదరు అధికారిని బదిలీ చేయించాడని ప్రచారం జరిగిందని అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న అక్రమ నిర్మాణం పై రామగుండం నగరపాలక సంస్థ ఇంచార్జ్



కమిషనర్, జిల్లా స్థానిక సంస్థల అదుపు కలెక్టర్ అరుణశ్రీ కి ఫిర్యాదు చేసినప్పటికీ ఎటువంటి చర్యలు లేవని చెప్పారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని దాదాపు అన్ని డివిజన్ లలో అనేక అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు ఏమి పట్టనట్టు వ్యవహరిస్తున్నారని, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న బిల్డింగ్ లకు అనుమతులు ఇవ్వడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. శ్రీమయి లగ్జరీ హెూటల్ వెనక భాగంలో ఒక పెద్ద భవనం నూతనంగా నిర్మాణం జరిగిందని, ఆ భవనానికి ఎలాంటి సెల్లార్ అనుమతులు తీసుకోకుండా గ్రౌండ్ ఫ్లోర్ అనుమతితో అక్రమంగా సెల్లార్ ను నిర్మించడం జరుగుతుందని, ఇట్టి నిర్మాణానికి అధికారులు ఏ ప్రాతిపదికన అనుమతులు ఇచ్చారో తెలుపాలని డిమాండ్ చేశారు. నూతన మున్సిపల్ చట్టం 2019 సెక్షన్ 174(5), 178(1) మరియు 181(2) ప్రకారం ఈ అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకోవాలని సూర్య కోరారు. రామగుండం మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో అనేక అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని, వీటిపై చర్యలు తీసుకోకుండా అవినీతికి పాల్పడుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. నూతన భవనం నిర్మాణం జరుగుతున్న సందర్భంలో ఇన్స్పెక్షన్ కి వెళ్లకుండా టౌన్ ప్లానింగ్ అధికారులు భవనం పూర్తయిన అనంతరం అన్ఆథరైజ్డ్ కన్స్ట్రక్షన్ పెనాల్టీ వేసి చేతులు దులుపుకోవాలని చూస్తున్నారని, దీని ద్వారా సమాజానికి ఏం తెలియజేయా లనుకుంటున్నారో సదరు అధికారులు చెప్పాలని డిమాండ్ చేశారు. పేదవాడు ఒక చిన్న షెడ్డు అనుమతి లేకుండా నిర్మాణం పనులు చేపడితే వెంటనే కూల్చివేసే అధికారులు ఒక హెూటల్ భవనం నిర్మిస్తున్న ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో పేదవాడికి ఒక న్యాయం.. డబ్బున్న వాడికి ఒక న్యాయం... అన్న చందంగా మారిందని, ఉన్నతాధికారులు ఇట్టి విషయంపై దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ నాయకుడు సూర్య విజ్ఞప్తి చేశారు. ఇంకా ఈ సమావేశంలో సాదుల శివ , ఆసాల నవీన్, రాణవేణి సుధీర్ కుమార్, వినయ్ కుమార్, మహేష్ పాల్గొన్నారు.

### కాంగ్రెస్ ప్రభుత్వము నిరంకుశ వైఖరిపై.

## అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన బిఆర్ఎస్ నాయకులు.

**- మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో.**

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండలంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసిన బీఆర్ఎస్ నాయకులు,కొడంగల్ నియోజక వర్గంలోని లగచర్ల గ్రామ రైతులపై పెట్టిన కేసులను, రైతులకు బేడీలు వేసి దాదాపు 35 రోజులు జైల్లో పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ వైఖరిని నిరసిస్తూ. భారత రాష్ట్ర సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు పిలుపు మేరకు, హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ ఆదేశానుసారం చిగురుమామిడి మండల బిఆర్ఎస్ అధ్యక్షులు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం పై ప్రమాణం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అడుగడుగునా రాజ్యాంగాన్ని కాలరాస్తుందని అన్నారు.దాదాపు 40 రోజులుగా తము చేయని తప్పుకు, తమ భూమి తమకే ఉండాలని కోరుకున్నందుకు తమ భూమి ప్రభుత్వం గుంజుకుంటుంది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మామిడి అంజయ్యతో పాటు రైతు సమన్వయ సమితి మాజీ మండల అధ్యక్షులు పెనుకుల తిరుపతి, రైతు బందు సమితి జిల్లా సభ్యుడు సాంబారి కొమురయ్య, మండల నాయకులు దుడ్డెల లక్ష్మినారాయణ, మండల పార్టీ ఉపాధ్యక్షులు పెసరి రాజేశం,ఆర్గనైజింగ్ కార్యదర్శి ముక్కెర సదానందం, బీసీ సెల్ అధ్యక్షులు హన్మాండ్ల సత్యనారాయణ, మైనారిటీ సెల్ అధ్యక్షులు సర్వర్ పాషా, గ్రామశాఖ అధ్యక్షులు బుర్ర తిరుపతి గౌడ్,కొమ్ము కొమురయ్య సదానందం మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా సింగిల్ విండో చైర్మన్ కొంజర్ల వెంకటయ్య జన్మదిన వేడుకలు

**- సరస్వతి దేవి విగ్రహ ఆవిష్కరణ**

**సూర్య జూలపల్లి**

మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలల ఆవరణలో మాజీ సర్పంచ్, సింగిల్ విండో చైర్మన్ కొంజర్ల వెంకటయ్య ఏర్పాటుచేసిన సరస్వతీదేవి విగ్రహాన్ని మంగళవారం జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్ సింగ్ ఆవిష్కరించారు. జన్మనిచ్చిన ఊరు రుణం తీర్చుకోవాలని అందరూ అనుకుంటారు.తమ వంతు ఏదో ఒకటి చేయాలని ఆరాటపడుతుంటారు.కానీ,పరిస్థితుల కారణంగా కొందరే ముందడుగు వేస్తుంటారు.అలాంటి వారిలో ముందువరుసలో నిలుస్తున్నారు మాజీ సర్పంచ్, ప్రస్తుత సింగిల్ విండో చైర్మన్ కొంజర్ల వెంకటయ్య తన 73వ జన్మదిన సందర్భంగా చదువుకున్న పాఠశాలలో పూర్వ విద్యార్థిగా చదువుల తల్లి సరస్వతీ దేవి విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆవిష్కరించడం స్ఫూర్తిదాయకం. జన్మనిచ్చిన ఊరి అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో సర్పంచిగా నిస్వార్ధ సేవ అందించనని,రైతుల శ్రేయస్సు కొరకు సింగిల్ విండో చైర్మన్ గా సంఘం అభివృద్ధికి అహర్నిశలు కృషిచేసి సుమారు కోటి రూపాయల నికర ఆదాయం సమకూర్చినట్లు కొంజర్ల వెంకటయ్య తెలిపారు. విగ్రహ ఆవిష్కరణ అనంతరం గ్రామ ప్రజలు విద్యార్థినీ విద్యార్థులు,ఉపాధ్యాయులు,నాయకులు కొంజర్ల వెంకటయ్య జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి శాలువాలతో సన్మానించి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధూళికట్ట సింగిల్ విండో చైర్మన్ పుల్లూరి వేణు గోపాల్ రావు,మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ లోక రవీందర్ రెడ్డి,బిజెపి నాయకులు అమరగాని ప్రదీప్ కుమార్, కో- ఆప్షన్ సభ్యులు లాల్ మహమ్మద్, కొంజర్ల శ్రీనివాస్,మల్లెత్తుల కనకయ్య,మానుమండ్ల శ్రీనివాస్, పురుషోత్తం,మేరుగు రమేష్, కొలిపాక కరుణాకర్,గీస సురేష్, విద్యార్థినీ విద్యార్థులు,ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

